మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మండల ప్రజా పరిషత్ ఆవరణలో గల ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణమునకు అగు ఖర్చును డిఇహౌసింగ్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం వితోబా డి ఈ హౌసింగ్ తాసిల్దార్ రమేష్ రెడ్డి ఎంపీడీవో రాఘవ ఏఈ హౌసింగ్ వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రసవాల సంఖ్యను పెంచాలి

- ఆరోగ్య కార్యక్రమాలలో 100% ప్రగతి సాధించాలి
- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాకలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారిణి కే స్వరాజ్యలక్ష్మి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రసవాల సంఖ్యను పెంచాలని అన్నారు. మాత,శిశు సంరక్షణ సేవలను, గర్భవతుల మరియు శిశువుల టీకా కరుణ కార్యక్రమం, అసాంక్రమిక వ్యాధుల నివారణ కార్యక్రమం, హెచ్ఐవి మరియు ఎయిడ్స్ తదితర జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో నిర్వహిస్తున్న వందరోజుల నిక్షయ్ శిబిర్ కు ఆశా కార్యకర్తల ద్వారా క్షయ అనుమానిత రోగులందరికీ తరలించి ఎక్సరే, కళ్ళే పరీక్షలు నిర్వహించి, నిర్ధారించిన క్షయ వ్యాధిగ్రస్తులందరికీ వెంటనే చికిత్స ప్రారంభించారు ఉన్నారు. జీవన శైలి వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రతినెల క్రమం తప్పకుండా మందులు అందజేసి, ఆరోగ్యవంతమైన జీవన శైలి అలవరచుకునే విధంగా అవగాహన కలిగించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే ప్రసవాల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్, డాక్టర్ భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రవికుమార్, డాక్టర్ కృష్ణ మనోహర్, డాక్టర్ ప్రదీప్ అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బీసీల జనాభాను తక్కువ చేసి చూపించే కుట్ర చేసింది

- బీసీలకు రాజ్యాధికారాన్ని దూరం చేసేందుకే ఈ కుట్ర
- కుల గణన నివేదిక బాధ్యత పొన్నం లాంటి బీసీలకు ఇవ్వకుండా ఓసి అయినఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎలా ఇస్తారు
- కాంగ్రెస్ పార్టీ తీరుపై మండిపడ్డ భాజపా రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కుల గణన నివేదిక తో కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించే కుట్ర చేస్తుందని తేలిపోయిందని భాజపా రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భాజపా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శాంత కుమార్ మాట్లాడారు. మూడు కోట్ల 92 లక్షల జనాభా ఉన్న బీసీలను మూడు కోట్ల యాభై లక్షలు గా తక్కువ చేసి చూపించడంలో ఆంతర్యమేమిటి అన్నారు. స్థానిక సంస్థల పోరులో ఎలాగైనా నెగ్గుకు రావాలనే కపట బుద్ధితో బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తూ తద్వారా బీసీ రిజర్వేషన్లను తగ్గించవచ్చనే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను అమలు చేసామని చెప్పుకోవడానికి మాత్రమే ఈ నివేదికను బహిర్గతం చేశారన్నారు. బీసీ కులగణన నివేదిక బాధ్యతను పొన్నం ప్రభాకర్ లాంటి బీసీ నాయకులకు ఇవ్వకుండా అగ్ర కులస్తుడైన ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎలా ఇస్తారన్నారు. బీసీల కులగణనలో ముస్లిం మతస్తులను ఎలా చేరుస్తారన్నారు. క్రైస్తవులు, అగ్రకులాల్లోని ఈబీసీలు బీసీకుల గణనలో ఎందుకు చేర్చలేదన్నారు. ఇది ముమ్మాటికి రాష్ట్రంలోని బీసీ వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రలో భాగంగా పకడ్బందీ వ్యూహంతో కాంగ్రెస్ ఆడిన కపట నాటకమన్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదవాడికి అండగా నిలిచిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షలకు పెంచిందన్నారు. సూక్ష్మ లఘు పరిశ్రమలకు 10 కోట్ల వరకు రుణాలు పెంపుదల చేసినట్లు తెలిపారు. సామాన్యుల కొనుగోలు శక్తిని పెంచే దిశవైపుగా 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించినట్లు తెలిపారు. దేశంలో మొట్టమొదటిసారిగా జాతీయ బీసీ కమిషన్ ను ఏర్పాటుచేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వాన్నిదన్నారు. చట్టసభల్లో మహిళలకు 50% రిజర్వేషన్ వైపుగా అడుగులు వేసింది కూడా తమ ప్రభుత్వమే అన్నారు. సమీప భవిష్యత్తులో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన వైపు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో బి ఆర్ ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు బీసీలను అడుగడుగున వంచించాయన్నారు. బీసీలు రాబోవు ఎన్నికల్లో ఇరుపాటిలకు బుద్ధి చెప్పే విధంగా సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో భాజపా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అచ్చు గట్ల అంజయ్య, నాయకులు నంబిరాజు, కౌకుంట్ల ఆంజనేయులు, పిల్లి సూర్యనారాయణ, శ్రీకృష్ణ, నీరంజన్, మఠం మయుర్నాథ్, జెట్టం మహేష్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సంక్షేమ ఫలాలు అందాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా స్థాయి దివ్యా%శీ %గుల కమిటీ బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆద్వర్యంలో జిల్లా కార్యాలయాల సముదాయం మినీ సమావేశ హాల్ లో నిర్వహించారు. జిల్లా స్థాయి దివ్యా%శీ% గుల కమిటీ జిల్లా అధికారులు, 10మంది దివ్యాంగులతో నిర్వహించడం జరిగింది .దివ్యా%శీ% గులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలకు సంబంధించి ఈ కమిటీ అమలు చేయు దిశగా కార్యాచరణ ఉంటుందని కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఈ కమిటీ పదవి కాలం 2 సం%××% లకు గాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్, చైర్మన్ గా,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జిల్లా అధికారులు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. శ్రీనివాసులు, డి.ఎస్.పి. జి. రమణా రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి సుదర్శన్, అదనపు డి.అర్.డి. ఓ జోజప్ప ,ఎల్.డి.ఎం. కె. బాస్కర్ లక్ష్మి, విద్యా శాఖ ఏ.డి. అనురాధ, నాగలక్ష్మి మెంబర్స్ శ్రీనివాసులు, లక్ష్మీ, కవిత, భాస్కర్, బిచ్చయ్య నాయక్, టి మధు బాబు, యమ్ దుర్గ ప్రసాద్ కె. రాజు, ఎ. నరేందర్, ప్రేమ కుమార్, యాదయ్య, హరిణి, పారిజాత, రజిత హాజరైనరు. దివ్యా%శీ%గులైన సభ్యులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, ఇటుక బట్టీలలో, హెూటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హెూమ్ కు పంపించడం జరుగుతుంది అని. దానిలో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతం గా ముగిసిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-2 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 66 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. అందులో 47 బాలురు, 19 మంది బాలికలను పట్టుకొగా అందులో 18 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారు. మొత్తం 02 కేసులు నమోదు చేసి 13 మంది బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులకు 74,000/- రూ. జరిమానా విధించడం జరిగిందని, బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు మరియు తల్లిదండ్రులకు పాఠశాలలో చర్చే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

## పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి : ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** సమయాన్ని వృధా చేసుకోకుండా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . ఎంవిఎస్ జూనియర్ కళాశాల దగ్గర ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ (బి)లో ముడా నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యేలందరూ ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శించి అక్కడ అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. త్వరలో మీకు రీడింగ్ రూం ఏర్పాటు చేస్తామని, పోటీ పరీక్షలకు తయారవుతున్న విద్యార్థులకు కావా ల్సిన పుస్తకాలను గ్రంథాలయ చైర్మన్ ద్వారా అందిస్తామని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థుల జాబితా ఇవ్వాలని ఆయన సూచించారు . అంతకు ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు రీడింగ్ చైర్స్, బెడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ మోహన్ , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, నాయకులు కిరణ్, ఫైసల్, అజ్మత్ అలి, జహీర్, అక్బర్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్రెల కాపరి మృతి



**అమరచింత, మేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు బావిలో పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన బుధవారం అమరచింత పరిధిలోని చంద్రప్ప తాండ శివారులో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం చిన్న చింతకుంట మండలం మద్దూరు గ్రామానికి చెందిన గొర్రెల కాపరి కురుమూర్తి (15) బుధవారం గొర్రెలను మేపడానికి వెళ్లి చంద్రప్ప తాండ శివారులోని హనుమంతు నాయక్, కృష్ణ నాయక్ సంబంధించిన వ్యవసాయ పొలం బావిలో నీళ్లు తాగడానికి వెళ్లి కాలుజారి ప్రమాదవశాత్తు బావిలో పడినట్లు తెలిపారు. ఆ గొర్రెల కాపరికి ఈత వస్తలేదని తండ్రి గొల్ల నాగరాజు అమరచింత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోవా మద్యం పట్టివేత



**కృష్ణ మేజర్ న్యూస్ :** అక్రమంగా తరలిస్తున్న గోవా మద్యాన్ని ఎక్సైజ్ పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం మండలంలోని 167 జాతీయ రహదారి చెక్పోస్ట్ వద్ద ఎక్సైజ్ సిఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీల్లు నిర్వహించగా తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 15 బాటిల్లు ,26.250 లీటర్ల గోవా మద్యంగా గుర్తించి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. అక్రమంగా మద్యం ఇతర వస్తువులు తరలించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎక్సైస్ సీఐ శ్రావణ్ కుమార్,ఎక్సైజ్ కానిస్టేబుల్ భాష ఉన్నారు.

## ఆకట్టుకున్న సుద్దాల హనుమంతు సంస్కృతిక ఉత్సవాలు




**పాలమూరు మేజర్ న్యూస్ :** సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవ వేదిక ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన యూత్ ఫెస్ట్ లో ఇంటర్,డిగ్రీ, పీజీ విద్యార్థులతోపాటు యువతి యువకులు ప్రదర్శించిన సంస్కృతిక అందరినీ ఆలరింప చేశాయి. జానపద నృత్యాలు,శాస్త్రీయ నృత్యం, లఘు నాటికలు, కోలాటంలో యువతతో పాటు మహిళలు పాల్గొన్నారు. పల్లెప్రజల జీవన విధానాలపై పలు సినిమా పాటలపై విద్యార్థుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భిన్నత్వంలో ఏకత్వం, స్త్రీ పురుష లింగ వివక్షత అంశాలపై జూనియర్స్ సీనియర్స్ విభాగంలోజరిగినపోటీల్లోవిద్యార్థులు,యువతఅత్యధికంగా పాల్గొన్నారు.

## బీసీలను దగా చేస్తున్న కాంగ్రెస్ - పీయూజేఏసి తాయప్ప



**మహబూబ్‌నగర్ పీయూ మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ వేదికగా బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కులగనన యొక్క రిపోర్ట్ పైన నిరసన బుధవారం నిరసన తెలియజేషారు .యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్రంలో బీసీల యొక్క జనాభాను తక్కువ చేసి చూపించారుని ప్రభుత్వాన్ని శాంతియుతంగా విమర్శించారు.జనాభా లెక్కల ప్రకారం అంచనా వేసిన జనాభా వన్ పర్సెంట్ ఉంటే దాని ప్రకారము సంవత్సరానికి 4 లక్షలు పెరగాలి. 2011 జనాభా లెక్కలు ప్రకారం 35003674 గా ఉంది 2014 ప్రకారం36395796 గా ఉంది. 2024 జనాభా లెక్కల ప్రకారం35477554 గా ఉంది అంటే ఇది దాదాపు 2014 జనాభా లెక్కలకు దగ్గరగా ఉంది. ఇక బీసీల విషయానికొస్తే 2014లో 51 శాతం ఉంటే 2025లో 46.25% మాత్రమే ఉంది అదే గనక ఓసి జనాభాను చూసినట్లయితే 8% జనాభా నుండి 13% జనాభా అలాగే ముస్లిం లో ఉన్న ఓసీలు 2% జనాభాతో కలిపి మొత్తం 15% జనాభాగా చూపించే ప్రయత్నం చేస్తుంది. దీని ద్వారా ఈ డబ్లు ఎస్ రిజర్వేషన్లను కాపాడుకునే ప్రయత్నం చేస్తుంది. దీనిని పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండించింది. బీసీ విద్యార్థులకు రావాల్సిన విద్యా ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో భాగంగా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని బీసీల ఓట్లు వేసుకొని గెలిచిన తర్వాత చట్టబద్ధతను కల్పించలేకపోయింది. జనాభా లెక్కలను పునర్ సమీక్షించి రాష్ట్రంలో బీసీల జనాభా ఎంత ? జిల్లాల వారీగా నియోజకవర్గాల వారిగా మండలాల వారిగా గ్రామ గ్రామపంచాయతీలు వార్డు నెంబర్ల వారిగా బీసీ కులాల లెక్కను తెలియజేయాలని అన్నారు. బీసీల లెక్కలు తేల్చకపోతే రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలను విమర్శించిన కాంగ్రెస్ పార్టీని తీవ్ర పరాజయం చవిచూస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా బీసీలను అగౌరవ పరిచే విధంగా మాట్లాడిన బీసీ వ్యతిరేకుల పైన స్థానిక ప్రభుత్వం వెంటనే స్పందించి అరెస్టు చేయాలని కోరారు. అలాగే రాష్ట్రంలోని బీసీ సంఘాలకు విద్యార్థి సంఘాలకు బీసీలను అగౌరవపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని దుండగులకు తగిన విధంగా బుద్ధి చెప్పాలని సూచించారు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశంలో ప్రవేశపెట్టిన బీసీ జన గణన రిపోర్టును విద్యార్థులు అందరూ చింపివేస్తూ ప్రభుత్వానికి నిరసన వ్యక్తపరిచారు. ఇందులో భాగంగా తీన్మార్ మల్లన్న టీం మహబూబ్నగర్ ఇన్చార్జ్ రవి ముదిరాజ్ ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ బీసీ విద్యార్థి నాయకులు కేశవులు, పడేసాబ్, అజయ్ బాబు, సాయిబాబు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎంఎల్ఏ, చిత్రపటానికి పాలాభిషేకం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎంఎల్ఏ జి.మధుసూదన్ రెడ్డి మంత్రి వర్గ సభ్యుల చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. చిన్న చింతకుంట మండల కేంద్రము లోని బస్టాండ్ కూడలి వద్ద ఎస్సీ, వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిచట్ట బద్దత కల్పించిన ప్రియతమ నేత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,స్థానిక ఎంఎల్ఏ జిఎంఆర్‌లకు ధన్యవాదములు తెలుపుతూ చిన్న చింతకుంట మండల దళిత సంఘం అధ్యక్షులు ఎస్ శేఖర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నిరీక్షణ ఫలించింది.వర్గీకరణ కోసం గత 31 సంవత్సరాల పోరాట ఫలితం దక్కింది. గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ను అనుసరిస్తూ గత ఆగస్టు లో అసెంబ్లీ సాక్షిగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ తామే అమలు చేస్తామని ప్రకటించి దేశానికే అదర్షమయ్యారు వారి ప్రకటనకు కట్టుబడి నిన్న ప్రత్యేకంగా మంత్రివర్గ సమావేశంలో ఆ వెంటనే అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి యావత్ మాదిగల అభిమానం చూరగొన్న మన ప్రియతమ నాయకుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. వారితో పాటు సహకరించిన మంత్రి వర్గ సభ్యులకు ఎంఎల్ఏ జి.మధుసూదన్ రెడ్డి లకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎస్, ఆర్ శ్యాం సన్ ,మాజీ పిఎసిఎస్ ఎస్ డైరెక్టర్ జి. పిలోగు ,కురుమూర్తి దేవస్థానం మాజీ సభ్యులు డి.వెంకటన్న మాజీ వార్డ్ సభ్యులు ఎస్.సుందర్ , మండల నాయకులు బలవర్ధన్ ,పర్దిపూర్ ఆనంద్ ,మద్దూరు కుర్మన్న ,జి.అగస్టిన్, ఎస్.జయరాజ్,ఎస్. మలగర్, జి.విజయ్. అనిల్, సిఎం.జయాపాల్,జి.రాజు,సి.చంద్ర బాబు,సి.రాజు,ఎస్. రవితేజ, ఎం.కె. విజయ్,,జి.మహేష్, ఎం.సుదర్శన్, మొజెస్, ఎస్ .బన్నీ , విజయ్, బి. అబ్రహం ఎస్సీ కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన లెక్క తప్పులతడక-ఎన్.ప్రభాకర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ మాట్లాడుతూ ,బీసీల జనాభా గతంలో 52% ఉన్న బీసీల సమగ్ర సర్వేలో చూపిస్తున్న జనాభా అప్పటినుంచి ఇప్పటికీ పెరుగుతూ ఉంటుంది జనాభా కానీ ఇక్కడ మాత్రం బీసీల జనాభా ఇప్పుడు 47 శాతం అని చెప్పడం జనాభా సేకరణలో చూపించడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా ఇంకా ఎన్ని కుటుంబాలు సర్వేకు దూరంగా ఉన్నాయో అలాంటి కుటుంబాలను మళ్లీ కొంత సమయం ఇచ్చి సంపూర్ణ సర్వేను నిర్వహించి గతంలో సమగ్ర సర్వేను ఇప్పటి సర్వేను రెండు కూడా పరిశీలించి మళ్లీ బీసీల జనాభా శాతాన్ని చూపించాలని అట్లా అని ప్రతి కులం యొక్క జనాభా ఎంత ఉందో అతి వివరాలను తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదన్నారు.మంత్రివర్గంలో కూడా బీసీల శాతము ప్రకారంగా బీసీలకు మంత్రిత్వ శాఖలు ఇవ్వాలని అదేవిధంగా రేపు జరగబోయే గ్రామపంచాయతీ సర్పంచులు కావచ్చు ఎంపిటిసి జడ్పిటిసిలు మున్సిపాలిటీ కార్పొరేషన్లు అన్నీ ప్రతి కులానికి జనాభా దామాషా ప్రకారం గా కేటాయించి బీసీ కులాలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని కొనాలలో వారికి రావలసిన అవకాశాలను వారందరికీ అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కన్ను తెరిచి ఎవరికి ఇంత మాటనో చెప్పవలసిన అవశ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని బిసి మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రభాకర్ తెలియజేశారు. బీసీ మేధావుల మహిళా సంఘం సభ్యులు లక్ష్మీ మాట్లాడుతూ ,స్త్రీలకు కూడా అన్ని రకాలుగా కార్పొరేట్ చైర్మన్లు మరియు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు స్థానిక సంస్థల్లో ప్రత్యేక కోటాను కేటాయించవలసిందిగా స్త్రీల హక్కులను కాపాడే విధంగా చూడాలని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో హరిప్రియ ,లావణ్య ?భాగ్యలక్ష్మి ,శైలజ ,జ్యోత్స్న పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించండి : సిఎం రేవంత్ రెడ్డికి రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.ఈమేరకు బుధవారం అసెంబ్లీ కార్యాలయంలో సిఎం రేవంత్ రెడ్డిని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో పాటు మర్యాదపూర్వకంగా కలిసి బీసీ రిజర్వేషన్లపై చర్చించారు. అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవం, స్థానం కల్పించాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బీసీల అభివృద్ధికి ముందడుగు పడిందన్నారు.స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కులగణన చేపట్టాలని దేశంలోని బీసీలు గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాటం చేస్తున్నా కూడా ఏ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, బీసీ ప్రధాని అని గొప్పగా చెప్పుకునే బిజెపి కూడా సమగ్ర కులగణన చేస్తామని హామీ ఇచ్చి మూడు సార్లు అదికారంలోకి వచ్చింది కానీ కుల గణన చేపట్టలేదని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా ఏర్పాటు చేయని దుస్థితిలో బిజెపి ఉందన్నారు. గొంతు చించుకుని అరుస్తున్న బిఆర్ఎస్ నాయకులు 2014 లో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలను ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు పెంచాల్సి వస్తోందని, ఆ లెక్కలు వెల్లడించకుండా బీసీలను రాజకీయంగా అణచివేశారని కెసిఆర్ పై మండిపడ్డారు. రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా చేసి, బాధ్యత గలప్రతిపక్ష నేతగా ఉంటూ సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ , మాజీ మంత్రులు హరీష్,కేటీఆర్ లకు మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కానీ రాహుల్ గాంధీ గారు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో సమగ్ర కులగణన చేపట్టడమే గాక వెల్లడించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి దక్కిందన్నారు.ఇప్పటివరకు సింగిల్ విండో ఎన్నికల్లో డైరెక్టర్లకు రిజర్వేషన్లు కల్పించిన ప్రభుత్వాలు సొసైటీ అధ్యక్షులకు, డీసీసీబీ చైర్మన్లకు మాత్రం కల్పించలేదని, రాబోయే సింగిల్ విండో ఎన్నికల్లోనూ రిజర్వేషన్లు కల్పించాలని పాలమూరు బిడ్డ ఇవాళ దేశానికే ఆదర్శంగా నిలవడమే గాక దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా చేశారని రేవంత్ ను కొనియాడారు.

## సొంత డబ్బులతో రోడ్లకు మరమ్మత్తులు



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలోని హన ుమాన్ దేవాలయం నుండి చెరువు వైపు వెళ్ళే రోడ్డు మార్గంలో గుంతలు మాం`డంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బం దులను గుర్తించిన గ్రామ యువ నాయకులు ముక్తాల రమేష్ బుధవారం గుంతల రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. గుంతల రోడ్లతో ప్రధానంగా అటుగా వెళుతున్న రైతులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు దృష్టికి తేగా సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేశారు. రెడీమిక్స్ వాహనంతో సొంత డబ్బులు వేచించి గుంతల రోడ్లకు అతుకులు వేశారు. గ్రామ అభివృద్దే లక్ష్యంగా రాబోయే రోజుల్లో పనులు చేస్తానని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, రాజేష్ రెడ్డి, రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్, రమేష్ యాదవ్, కుప్పగండ్ల ఫిషరీస్ కమిటీ చైర్మన్ మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని న్యూ చాణిక్య టాలెంట్ స్కూల్ నందు బుధవారం రవి చిన్నపిల్లల వైద్యశాల,రవి ఫౌండేషన్ మహబూబ్ నగర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శేఖర్ ముఖ్య అతిథిగా హాజరై,చిన్న పిల్లల్లో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి,తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు తెలియజేశారు. దాదాపు 350 మంది విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా న్యూ చాణిక్య టాలెంట్ స్కూల్ యాజమాన్యం, సునీల్ పాటిల్ మాట్లాడుతూ డాక్టర్ శేఖర్,రవి చిన్న పిల్లల ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సందీప్ పాటిల్,పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి -ఎంపీఓ విజయలక్ష్మి





**కృష్ణ మేజర్‌న్యూస్:** మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని ఎంపీఓ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠ శాలను ఎంపీఓ తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట గదిలో పరిశుభ్రతను తప్పక పాటిం చాలని సూచనలు, సలహాలు వంట నిర్వాహకులకు సూచిం చారు. స్వచ్ఛమైన వంట పాత్ర లను ఉపయోగించి మధ్యాహ్న భోజనాన్ని రుచిగా వండాలని పేర్కొన్నారు. గదిలో భద్రపరిచిన బియ్యం, ఆహార పదార్థాలు, కూరగాయల వాటి నాణ్యతలతో పాటు రైస్ స్టాక్, టేస్ట్ రిజిస్టర్లను పరిశీలించారు. అంతకుముందు ప్రతి రోజూ వండే మధ్యాహ్నం భోజనం,త్రాగే మంచినీటి సౌకర్యాల గురించి ఫుడ్ సేఫ్టీ కమిటీలోని సభ్యులు,విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకుని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఆనంతరం పాఠశాల ఆవరణలోని పరిశుభ్రమైన పరిసరాలను చూసి పాఠశాల బృందాని ఎంపీఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై అక్తర్ ఇచ్చిన రిపోర్ట్ తప్పులతడక

## - మందకృష్ణ మాదిగ బ్లాక్ మెయిల్ రాజకీయాలకు తలొగ్గిన ప్రభుత్వం
## - సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మాల మహానాడు నేతలు





**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై డాక్టర్ షమీం అక్తర్ ప్రభుత్వానికి ఇచ్చినా రిపోర్ట్ తప్పుల తడఖగా ఉన్నదని, ఈ రిపోర్ట్ నే సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో చదవకుండా, అవగాహన లేకుండా, మంద కృష్ణ బ్లాకుమెయిల్ రాజకీయాలకు తలొగ్గి అసెంబ్లీ తీర్మానం నియంతృత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నేతలు మాట్లాడుతూ సొంత నిర్ణయాలు తప్ప జనాభా లెక్కలు లేకుండానే ఒక తప్పుల తడకగా నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమైన చర్యని,బీసీల కులగనన 56% నుండి 46% కి రావడమే తప్పులతడకనటువంటిదని తేలిపోయిందని,ఎస్సీల జనాభా 64 లక్షలు కాదు 85 లక్షల జనం ఉన్నారని అన్నారు. మాలలపట్ల ఇంత వివక్షత చూపించడం చరిత్రలో ఎప్పుడూ లేదని,నారా చంద్రబాబు నాయుడు ఈ రకమైనటువంటి వర్గీకరణ చేసే ప్రభుత్వాన్ని కోల్పోయిందని,రెండు పర్యాయాలు చివరికి రాష్ట్రమే వదిలిపెట్టి పోయారని, సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా సమీక్ష చేసుకొని 26 ఉపకులాలు ఉన్న మాలలు మాదిగలు 18 ఉప కులాలు ఏ రకంగా కేటాయిస్తారని ప్రశ్నించారు. మా జనాభా దామాషా ప్రకారం ప్రకటించకపోవడమే దుర్మార్గం, జాతి వినాశనానికి కారణమవుతున్నటువంటి రేవంత్ రెడ్డి పట్ల మాలలు గ్రామ గ్రామాన దిష్టిబొమ్మలు దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి డివిజన్ అధ్యక్షులు పాతుకుల శ్రీశైలం, మాజీ సర్పంచ్ హరిచంద్ర, చెన్నకేశవ స్వామి గుడి అధ్యక్షులు పాతుకుల శ్యాంసుందర్, కిన్నెర పాండు, పిల్లి సూర్యం, బి ఆనంద్, ఎన్ని పోతుల అనిల్ కుమార్, పిల్లి వెంకటస్వామి, ఇమ్మడి బాలస్వామి, వెంకటయ్య, రామస్వామి, చెన్నయ్య, గంధం స్వామి, మండల అధ్యక్షులు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కమిటీ అధ్యక్షులు బండారి ప్రభాకర్, మండారి దాసు, పెరుముల పరమేశ్వర్ పర్వతాలు, ఎల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఎంబ్రాయిడరీ ఉచిత శిక్షణ తరగతులు : ఈ నెల13 నుండి శిక్షణ ప్రారంభం



**లింగాల,మేజర్ న్యూస్:** మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఎంబ్రాయిడరీ వర్కులో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మాతృభూమి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రమాకాంత్ తెలిపారు. లింగాలలో నిర్వహించనున్న ఎంబ్రాయిడరీ శిక్షణ తరగతుల సన్నాహక కార్యక్రమంలో భాగంగా బుధవారం మహిళలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి వద్దనే ఉంటూ మహిళలు ఆర్థిక చేయూతను పొందేందుకు ఆసక్తి చూపుతున్నారని అందుకు అనుగుణంగా కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీ వర్కులు చక్కటి సాధనంగా నిలుస్తున్నిన్నాయని అన్నారు. ఆర్థికంగా అంతగా లేని మహిళలు కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీ వర్క్ నేర్చుకునేందుకు ఇబ్బంది పడుకున్నారని అన్నారు. ఇలాంటి వారిని గుర్తించి మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చేయూతనందిస్తూ ఉపాధి రంగాలలో తరగతులను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలో మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎంబ్రాయిడరీలో శిక్షణ తీసుకోవడం ద్వారా ఇంటి వద్దనే ఉంటూ ఆర్థికంగా బలోపేతం కావడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని అన్నారు. ట్రైనర్ చాపల అనిత మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ నుండి 45 రోజులపాటు మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఇచ్చే ఎంబ్రాయిడరీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 18 నుండి 45 సంవత్సరాల మధ్య వయసు గల మహిళలు అర్హులని తెలిపారు. ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగే ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని అన్నారు. కుటుంబ యజమాని అనుమతితో ఆసక్తి గలవారు ఆధార్ కార్డు కలర్ జిరాక్స్,10 వ తరగతి మెమో, రెండు ఫోటోలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, సరస్వతి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి, చిత్రపటాలకు పాలాభిషేకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** దేశ ప్రజలందరికి మోదీ సర్కార్ వికసిత్ భారత్ 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో బుధవారం పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కల్వకుర్తి బిజెపి మండల అధ్యక్షుడు మట్ట నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బిజెపి సీనియర్ నాయకులు బండెలరామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మధ్య తరగతి ప్రజల ప్రగతికి పాటుపడిన ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ అని అన్నారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఏండ్లుగా ఎదురుచూసిన కల నెరవేరిందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 - 26తో మధ్యతరగతి కుటుంబాలపై, ఉద్యోగులపై ఉన్న పన్ను భారాన్ని తగ్గించిందన్నారు. 12 లక్షల వరకు ఆదాయం పై పన్ను మినహాయింపు ప్రకటనతో కొన్ని కోట్ల మంది ప్రజలు సంబరాలు చేసుకోవడానికి కారణమైన రోజు అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య కృష్ణ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, సురేందర్ గౌడ్, రవి గౌడ్, కృష్ణారెడ్డి, నరేష్ గౌడ్, శ్రీధర్,కూన ప్రవీణ్, మిర్యాణ%శీ% శ్రీకాంత్, మంద రాజిరెడ్డి, లింగారెడ్డి నాప శివ, ఆనందు, లవణ రెడ్డి, ప్రశాంత్ గౌడు తదితరులు ఉన్నారు.

## విశ్వ హిందు పరిషత్ విస్తృత స్థాయి సమావేశం



**నారాయణపేట ప్రతి నిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి పాలమూరు జిల్లా విభాగ్ కార్యదర్శి జిల్లా కార్యదర్శి నారాయణపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు మక్తల్ ఉట్కూర్ ధన్వాడ మరికల్ కొల్లంపల్లి దామరగిద్ద మద్దూర్ ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు అందరూ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నూతనంగా నారాయణపేట బజరంగ్దళ్ సంయోజక నీరటి వెంకటేష్, సాహసం యోజన ఆకాష్, ని ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా దుర్గా వాహిని సభ్యులుగా లలిత, కార్తిక, జోష్ణ ,వైష్ణవి ,మాతృమండలి కార్యకర్తలుగా సురేఖ,రాజేశ్వరి, జ్యోతి కన్నా ,చంద్రకళ ,వందన ఏడికే, రేఖ కళ్యాణి, నందిని కళ్యాణి, గారిని ఎన్నుకోవడం జరిగింది ఇక మీదట మహిళలందరూ జాగృతం కావాలని దిశా నిర్దేశం చేయడం జరిగిందినారాయణపేట జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా విభాగ్ కార్యదర్శి జిల్లా కార్యదర్శి నారాయణపేట విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ కార్యకర్తలు మక్తల్ ఉట్కూర్ ధన్వాడ మరికల్ కొల్లంపల్లి దామరగిద్ద మద్దూర్ ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు అందరూ హాజరయ్యారు ఈ కార్యక్రమంలో నూతనంగా నారాయణపేట బజరంగ్దళ్ సంయోజక నీరటి వెంకటేష్, సాహసం యోజన ఆకాష్, ని ఎన్నుకోవడం జరిగింది అదేవిధంగా దుర్గా వాహిని సభ్యులుగా లలిత, కార్తిక, జోష్ణ ,వైష్ణవి ,మాతృమండలి కార్యకర్తలుగా సురేఖ,రాజేశ్వరి, జ్యోతి కన్నా ,చంద్రకళ ,వందన ఏడికే, రేఖ కళ్యాణి, నందిని కళ్యాణి, గారిని ఎన్నుకోవడం జరిగింది ఇక మీదట మహిళలందరూ జాగృతం కావాలని దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## గురుకుల ప్రవేశ పరీక్షలకు పుస్తకాల పంపిణీ

### - మాజీ సర్పంచ్ ఎత్తపు శృతి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని వట్టిపల్లిప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షకు సంబంధించిన మెటీరియల్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష లకు పుస్తకాలు పెన్నులు వట్టి పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఎత్తపు శృతి తమ సొంత డబ్బులతో మెటీరియల్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎత్తపు శృతికి పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

## శక్తి పీఠాన్ని సందర్శించిన లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని శక్తిపీఠం మహా లక్ష్మీ అమ్మవారిని మరియు శక్తిపీఠం సురభి గోశాలను లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ డి కోటేశ్వరరావు బుదవారం సందర్శించడం జరిగింది. శక్తిపీఠం వ్యవస్థాపకులు స్వామి శాంతానంద శక్తి పీఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల నిత్యాన్నదానము కార్యక్రమాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ యాదవ్ (రీజియన్ చైర్ పర్సన్) గోపాలకృష్ణ జోన్ (చైర్మన్ )రఘు బాబు ((ప్రెసిడెంట్)మల్లేష్ గౌడ్ (సెక్రటరీ ) సంజీవరెడ్డి( ట్రెజరర్ )గందె రవికాంత్, అరకంచి రవి, సుదర్శన్ రెడ్డి కృపాకర్ రెడ్డి, నారాయణ గౌడ్ షేర్ కృష్ణారెడ్డి, శీను తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి వార్షిక పరీక్ష ఫలితలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి : ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల



**నారాయణపేట జిల్లా ప్రతినిధిమేజర్:** ఎస్సి డెవలప్మెంట్ ఆద్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతులనిర్వహణలో భాగంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లో నిర్వహించిన శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా ట్రైనీ కలెక్టర్ గరిమా పాల్గొని మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఎస్సి డెవలప్మెంట్ వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. ఇట్టికార్యక్రమానికి డి ఎస్సి డి ఓ ఉమాపతి తో పాటుగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, బి సి సంక్షేమ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు,మహేష్, వసంత్ రావ్ నరసప్ప తో పాటుగా వసతి గృహ సంక్షేమ అధికారులు, వెంకటేష్, అనిత, అఫ్జల్, నిర్మల, జగదీశ్వర్ రెడ్డి సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్, ఫీబమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

## ఈనెల 9న జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న నారాయణపేట జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు మట్టి రోడ్డులో. బాల బాలికలకు 10 కిలోమీటర్లు పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి,బి. గోపాలం ఒక బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శి బి. గోపాలం మాట్లాడుతూ 14 సంవత్సరాల లోపు బాల బాలికలు 2011నుండి 2013 మధ్యన జన్మించి ఉండాలి. 16 సంవత్సరాల లోపు బాల బాలికలు 2009 నుండి 2010 మధ్యన జన్మించి ఉండాలి .18 సంవత్సరాల లోపు బాల బాలికలు 2007 నుండి 2008 మధ్యలో జన్మించి ఉండాలి. 23 సంవత్సరాల లోపు మహిళలు, పురుషులు మాత్రమే 2003 నుండి 2006 మధ్యన జన్మించి ఉండాలి.ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ,నిర్వాహన కార్యదర్శులు అమ్రేష్, దామోదర్ ,రమేష్ కుమార్ పాల్గొన్నారు.మిగతా వివరాలకు 77 02 71 31 39 నెంబర్ ను సంప్రదించగలరు.

# బీసీలే కాంగ్రెస్‌ను గద్దె దించుతారు

### - సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచే కార్యాచరణ మొదలుపెడతాం
### - బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ సాగర్



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కులగణన లెక్కలు మొత్తం తప్పులతడకగా ఉన్నాయని బీసీలు కాంగ్రెస్‌ను గద్దె దించేందుకు సిద్ధమవుతు న్నారని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు. బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లను దెబ్బతీసి, ఈడబ్ల్యూఎస్‌ను కాపాడుకునేందుకు బీసీల జనాభాను తక్కువ చేసి చూపించారని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమగ్రంగా వీటిని సమీక్షించి పూర్తిస్థాయిలో గణాంకాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ హయాంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం ఓసీల జనాభా శాతం పెరిగినప్పుడు, బీసీల జనాభా మాత్రం 52 శాతం నుంచి 46 శాతానికి ఎలా తగ్గుతుందని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. బీహార్ ప్రభుత్వం కులగణన చేపట్టినప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారులతో 26 సార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగింది కానీ అదే తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఒక్కసారి కూడా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ నుంచి కాంగ్రెస్ ను గద్దె దించేందుకు కార్యచరణతో గ్రామ గ్రామాన బీసీలకు జరిగిన అన్యాయంపై, కులగణనలో బీసీ లపై జరిగిన అవమానాలపై పోరాటానికి సిద్ధమవుతున్నామని శ్రీనివాస్ సాగర్ హెచ్చరించారు. బీసీలకు రాజకీయాల్లో దక్కవలసిన వాటా దక్కేంతవరకు పోరాటం ఉంటుందని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు మోసపూరిత మాటలతో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఏకంగా బీసీల జనాభాను 21 లక్షలు తగ్గించి కుట్ర చేయడం విడ్డురంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభాను తక్కువ చేసి అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించేందుకు సమగ్ర కులగణన సర్వే ను ఉపయోగించుకున్నారని శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు. పార్టీలకతీతంగా బీసీ ఎమ్మెల్యేలు అందరూ ఒక తాటిపైకి వచ్చి సమగ్రకుల గణనపై కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే పై నిలదీయాలన్నారు. ఈ కాకి లెక్కల సర్వే తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ముందుకెళ్లి, 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థలకు వెళితే బీసీ సమాజం నుంచి తీవ్ర వ్యతిరేకతను కూడా కట్టుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమగ్ర కుల గణన ద్వారా బీసీల లెక్కలు తెలిస్తే భవిష్యత్తులో రాజకీయంగా, ఆర్థికంగా ,సామాజికంగా, విద్య పరంగా, ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరుతుందని సంవత్సర కాలంగా ఎదురుచూసిన బీసీలకు తీవ్ర అన్యాయం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీనివాస్ సాగర్ మండిపడ్డాడు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే భయంతో తొందరపడి బీసీల లెక్కలు తప్పుగా చూపి అన్యాయం చేయొద్దని చెప్తూ కేంద్రంలో రాహుల్ గాంధీ చెబుతున్న మాటలకు తెలంగాణలో మీరు చేసిన సర్వేల తీరుకు ఎక్కడా పొంతన కుదరటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, నాయి బ్రాహ్మణ ఆర్థిక కమిటీ అధ్యక్షుడు సదుర్ల చంద్రమోహన్, బీసీ జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి. శేఖర్, బీసీ సమాజ్ మహబూబ్ నగర్ కోకన్వీనర్ విశ్వనాథం, పద్మశాలి సంఘం నాయకుడు సుకుమార్, బీసీ సమాజ్ సభ్యులు యం.రఘు, గోపాల్,సాయి,రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు స్కూల్ లోకి వాహనాలు తీసుకెళ్లొద్దు : కల్వకుర్తి సీఐ నాగార్జున






**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మైనర్లు స్కూల్ లోకి వాహనాలు తీసుకెళ్లొద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున విద్యార్థులకు సూచించారు. బుధ వారం కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు మైనార్లు వాహనాలు పాఠశాలలోకి తీసుకెళ్లొద్దు ప్రమాదలకు బాద్యులు కావొద్దని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలలో 8,9,10 వ తరగతి విద్యార్థులు సైకిల్లకు బదులుగా ద్విచక్ర వాహనాలు పాఠశాలలకు తీసుకెళ్లి మైనార్లుగా అతివేగంగా ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సీఐ నాగార్జున మాట్లాడుతూ మైనార్లు పాఠశాలకు వాహనాలు తీసుకెళ్తే వారి పై శిక్షలు విధించడం జరుగుతుందన్నారు, తల్లిదండ్రులు పిల్లల పై శ్రద్ధ వహించాలని ప్రమాదాల వలన బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు, ఈ కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, అజయ్,ప్రవీణ్, సాయి,సేవా బృందం గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రవిగౌడ్, విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# కన్నుల పండుగగా ఇంద్రనీలేశ్వర పడి పూజ

### - శివనమస్మరణతో మారుమోగిన పట్టణము - భక్తిశ్రద్ధలతో మెట్ల పూజలో పాల్గొన్న శివస్వాములు







**కోస్గి మేజర్ న్యూస్:** శివనమస్మరణతో కోస్గి పట్టణం మారుమోగింది.మంగళవారం రాత్రి ఇంద్రనీలేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా స్వామి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అన్నపూర్ణ ఆశ్రమం నిర్వాహకులు వార్ల మురళీకృష్ణ కుమారుడు వంశీ కృష్ణ,శిరీష దంపతులు మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలంలోని శివస్వాముల అధిక సంఖ్యలో పూజలో పాల్గొని భక్తిశ్రద్ధలతో మహాపడి పూజలు నిర్వహించారు.ఆలయ పూజారి అంపయ్య ఆధ్వర్యంలో జగద్గురువు వీరయ్య శివాచర్య స్వామి మహాపడి పూజలో పాల్గొని మాట్లాడారు శివమాల ధరించడం గొప్ప విషయమన్నారు.భారత సనాతన ధర్మం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.మహాకుంభ మేళలో పాల్గొనే అఘోరాలు,స్వాముల వల్ల దేశం పులికించిపోయిందని అన్నారు.హిందు ధర్మంలో మాలదరణ ప్రసస్తాన్ని వివరించారు.మాలదరణ తో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని అన్నారు.శివ పురాణంలో శివలమల చాలా గొప్పదని, శివమాల ధరించడం పూర్వజన్మ సుకృతమని అన్నారు.మన సంస్కృతి,సంప్రదాయాలను కాపాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ వారు స్వామికి సన్మానించారు.అనంతరం శివస్వాములు భక్తిశ్రద్ధలతో భజన పాటలు పాడుతూ ఆనంద పారవశ్యంతో మహాపడి పూజలు నిర్వహించారు. శివపార్వతులకు మహా అభిషేకం నిర్వహించారు.అనంతరం పడి పూజను వంశీకృష్ణ దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా పూజారులు అమరలింగస్వామి, మఠం విశ్వనాథ్,వార్ల బాలరాజు, వార్ల,భవాని సంతోష్, వార్ల నవనీత్, బద్రీనాథ్, ప్రశాంత్ గౌడ్,బాదిమి సంతోష్,తాండ్ర నరేష్,గురుస్వాముల తెలుగు నరేష్,హరికుమార్,బీడీల శ్రీకాంత్,లాలయ్య,సందిలి రాజు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు వృత్తి విలువలు పాటించాలి

## - టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు వృత్తి విలువలు పాటించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ సూచించారు. బుధవారం ఆత్మకూర్ ఆర్అండ్ బి అతిథి గృహంలో ఆత్మకూర్, అమరచింత మండలాలకు సంబంధించిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల శ్రమతోనే పలు ప్రజా సమస్యలు వెలుగు చూస్తూ పరిష్కారానికి నోచుకుంటున్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టుల వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు, నివాస గృహాలు, ఉచిత వైద్యం, విద్యా అందించేందుకు రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కృషి చేస్తున్నారని, కొందరు నకిలీ జర్నలిస్ట్ అవతారం ఎత్తి, యూనియన్ల పేరుతో జర్నలిస్టుల వృత్తికి కళంకం తీసుకువస్తున్నారని మధు గౌడ్ ఈ సందర్భంగా ఆందోళన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, సీనియర్ జర్నలిస్టు పూర్ణా రెడ్డి, విజయ్, ఆత్మకూర్, అమరచింత మండలాల జర్నలిస్టులు జిందె శ్రీనివాసులు, టి. శ్రీనివాసులు, రఫీ, విజయ్, ఆంజనేయులు, అనిల్, నరేందర్, తిరుపతి, రాజరత్నం, అమీర్,శ్రీనివాసులు, రఫీయోద్దీన్, సత్యనారాయణ, వెంకటస్వామి, ఆంజనేయులు, రఘు, భక్తరాజు, ఫక్రుద్దీన్ తదితరులు ఉన్నారు.

# ప్రధాని మోడీ ..డీకే అరుణ చిత్రపటాలకు పాలాభిషేకం



**జడ్చర్ల మేజర్‌న్యూస్ :** అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ,నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి జడ్చర్లలోని నేతాజీ చౌరస్తా లో పాలాభిషేకం నిర్వహించారు. అదే విధంగా జడ్చర్ల పట్టణంలో క్రిటికల్ కేర్ యూనిట్ ప్రధానమంత్రి ఆయుష్మాన్ భరత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ లో భాగంగా 50 బెడెడ్ 23.75 కోట్ల కేంద్ర నిధులతో నిర్మాణ పనులకు కృషిచేసిన మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ చిత్రపటానికి సైతం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు ఎడ్ల అమర్నాథ్ గౌడ్, బిజెపి నాయకులు ఎడ్ల బాల వర్ధన్ గౌడ్, రాపోతుల శ్రీనివాసులు గౌడ్, నాగరాజు, సాహితీ రెడ్డి, వెంకట్, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రమణీయం రాచాల చెన్నకేశవ స్వామి రథోత్సవం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని రాచాలలో రథసప్తమి రోజు ప్రారంభమైన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి కల్యాణోత్సవంతో ప్రారంభమైన కార్యక్రమాలు రాత్రి వరకు కొనసాగాయి. తెల్లవారుజామున గ్రామస్తులు, భక్తులు స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని రమణీయంగా నిర్వహించారు. చెన్నకేశవ స్వామి దేవాలయం నుండి హనుమాన్ దేవాలయం వరకు లాగారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం ఉద్దాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కాలనీ నుంచి పల్లకిలో గ్రామ వీధులను గూండా ఊరేగిస్తూ దేవాలయం వరకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భక్తులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధర్మకర్త గౌని చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతయ్య, నాయకులు చక్రధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రాము,బొక్క శీను, జగన్ రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు

## -పది అంశాల్లో పాల్గొననున్న 150 బృందాలు



**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నేడు రేపు సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయి. సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శివి కురుమూర్తితో పి పి ఎస్ కే రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కమిటీ ప్రతినిధులతో సంస్కృతిక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబ్నగర్ ఎమ్మెల్యే యన్నం. శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రారంభించనున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ,విద్యార్థులతో పాటు కవులు, కళాకారులతో కలిపి 150 బృందాలు, మొత్తం 1500 కు పైగా పాల్గొని తమ ప్రతిభను చాటనున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగే రెండు రోజుల కార్యక్రమాల్లో మొదటిరోజు జానపద నృత్యం, చిత్రలేఖనం, కోలాటం, శాస్త్రీయ నృత్యం, లఘు నాటికల్లో పోటీలు జరగనున్నాయి. రెండవ రోజు వెస్ట్రన్ డాన్స్,కవి సమ్మేళనం, బతుకమ్మ,ఏకపాత్రాభినయం, జానపద గేయాల్లో పోటీలు జరగనున్నాయి. పాల్గొన్న వారికి పార్టిసిపేట్ సర్టిఫికెట్ తో పాటు, పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ స్థాయి బహుమతులతోపాటు, మెమెంటోలు అందజేయనున్నారు. సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల కార్యక్రమం ఉద్దేశం వివరాలు నిర్వాహకుల మాటల్లో

***తెలంగాణ రాష్ట్రంలోనే తొలి ప్రయత్నం :***

***- టిపిఎస్కె రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు***



తెలంగాణ రాష్ట్రంలోనే తొలిప్రయత్నంగా మహబూబ్నగర్ పట్టణంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. వృత్తి కళాకారులు, జానపద కళాకారులు, కవులతో వైవిధ్య భరితమైన కార్యక్రమం చేపట్టాం. విద్యాలయాల్లో వేదిక లేక విద్యార్థుల సృజనాత్మకత వెనుకబడిపోతుంది. ప్రభుత్వాల ప్రోత్సాహం లేనందున కళాకారులకు వేదిక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సినీ రంగంలోనూ గుత్తాధిపత్య ధోరణి వల్ల మానవత్వంలేని హీరోయిజం కొనసాగుతుంది. కరువు జిల్లా నే కాదు వైవిధ్యమైన కళలు అధికంగా ఉన్న జిల్లా కవులు కళాకారులకు వేదిక కల్పించి ప్రోత్సహించాలని ఉద్దేశంతో జరుగుతున్నాయి.

***ఇంటర్ నుండి ఫీజీ విద్యార్థులకు మంచి అవకాశం***

***- అధ్యక్షులు బెక్కం జనార్ధన్***



నేడు రేపు రెండు రోజులపాటు జరగనున్న ఉత్సవాలలో తమలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఇంటర్,డిగ్రీ,పిజి విద్యార్థులకు ఇది మంచి అవకాశం. విద్యార్థులను సన్మార్గంలో నడిపించాలని ఒక మంచి ఆలోచనతో జరగనున్న కార్యక్రమంలో ప్రజా కళలు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కలిగిన వారు ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలి.

***ప్రజా కళలను ప్రోత్సహించాలి : డాక్టర్ మధుసూదన్ రెడ్డి***



కళా రంగంతో మనిషికి ఆనందం తో పాటు ఆలోచన శక్తి పెరుగుతుంది. తెలంగాణ ప్రజల సంస్కృతిలో భాగమైన కళలను ప్రోత్సహించాలి. దురదృష్టవశాత్తు సినిమా రంగంలో, సోషల్ మీడియాలో సమ్మజాన్ని చెడగొట్టే అంశాలు పుట్టుకొస్తున్న ఈ తరుణంలో విద్యార్థి,యువతకు సరైన మార్గాన్ని ఇచ్చేందుకు సంస్కృతిరంగం తోడ్పడాలని, సమాజానికి పనికొచ్చే ప్రజా కళల్ని బ్రతికించాలని ఉత్సవాలు జరుపుతున్నాము. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో ప్రజలను చైతన్యం చేసిన ప్రజా కళాకారుడు సుద్దాల హనుమంతు పేరుతో జరిగే పోటీలను జయప్రదం చేయాలి.

***సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా బహుమతులు :***

***- ప్రధాన కార్యదర్శి వీ.కురుమూర్తి***



రెండు రోజులపాటు జరగనున్న సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇవ్వడంతో పాటు , జూనియర్స్, సీనియర్స్, సూపర్ సీనియర్లకు ప్రముఖ సినిగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వబోతున్నాం. వందలాదిమంది కళాకారులు వేలాదిమంది విద్యార్థులు హాజరు కానున్నారు. డాక్టర్లు, లాయర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, కళాకారులు ప్రోత్సాహం మరువలేనిది.,పండుగ వాతావరణంలో ఉత్సవాలు జరుపుతాం.

# బీచుపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర అధ్యక్షులు



**అలంపూర్ మేజర్ న్యూస్ :** తెలంగాణ జవహర్ బాలు మంచ్ తెలంగాణ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేశ్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లాలోని బీచుపల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు .అంతకుముందు వీరికి జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు సంధ్యబాబు ప్రత్యేకంగా స్వాగతం పలికారు. అనంతరం, ఎర్రవల్లి మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేష్ రెడ్డి కి పూలమాల శాలువాతో ఘనస్వాగతం పలకడం జరిగినది. అదేవిధంగా ప్రపంచ అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన అలంపూర్ శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి జోగులాంబ దేవస్థానం నందు కుంకుమార్చన చేసి అ అమ్మవారి ఆశీస్సులు అందుకోవడం జరిగినది. ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐజ గురుకుల ( టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ ) బాయ్స్ వసతి గృహంను సందర్శించి విద్యార్థులకు అవగాహన మరియు గడిచిన టిఆర్ఎస్ పాలనలో పేద విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు స్పోర్ట్స్ కు సంబంధించిన పరికరాలు పౌష్టిక ఆహారం అందించడంలో విఫలమై నేడు ఆ పేద విద్యార్థులకు అందిస్తున్నటువంటి పౌష్టిక ఆహారం గురించి కాంగ్రెస్ పాలన పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం పేద విద్యార్థుల ఆరోగ్య విషయాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అంటే ముందుగా పౌష్టిక ఆహారం అందించడంలోనే విద్యార్థులు దృఢంగా ఉంటారని లక్ష్యంతో మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ ఎనుముల రేవంత్ రెడ్డి చరవతో సహచర మంత్రివర్గంతో సమీక్ష జరిపి పేద విద్యార్థుల కొరకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతో డైట్ మెనూ చార్జీలను పెంచడం జరిగినది అని అన్నారు. గడిచిన పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రానికి కల్వకుంట్ల కుటుంబ పాలనలో కల్వకుంట చంద్రశేఖర రావు గురుకుల విద్యార్థులకు నా మనుమడు తినే సన్న బియ్యం అన్నం పౌష్టిక ఆహారం పేద విద్యార్థులు కూడా తినాలని మాటల మంత్రాలు చదివి మాట తప్పిన కేసీఆర్ కు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఈ పేద విద్యార్థుల ఉసురు తగిలే కొట్టుకు పోయాడని మండిపడ్డారు. మన ప్రియతమ నాయకులు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాటల ముఖ్యమంత్రి కాదు చేతల ముఖ్యమంత్రి అని అన్నారు అదేవిధంగా గురుకులలో ఉండే విద్యార్థుల స్పందన చూసి ఆనందం వ్యక్తం చేసిన రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థులు మీరందరూ ఆరోగ్యవంతంగా ఉండాలి మంచి పౌష్టికాహారం తింటూ మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థానంలో మీ అందరూ ఉండాలని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేష్ రెడ్డి , ఉపాధ్యక్షులు వెంకటే , జోగులాంబ జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు సంధ్య బాబు , ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ , దువాస్ పల్లి హుస్సేన్ , సందీప్ కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ జిల్లా మండల అధ్యక్షులు పాల్గొనడం జరిగినది.

# నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు అందరూ సహకరించాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** తెలంగాణ ప్రభుత్వం నారాయణ జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించేందుకు చేపడుతున్న నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం పూర్తి కావడానికి రైతులు,అన్ని సంఘాలు మరియు అఖిల పక్ష నాయకులు అందరూ కలిసి సహకరించాలని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ అధికారులు కూడా రైతులకు సమాచారం ఇచ్చి వారి యొక్క అనుమానాలు తీర్చి పనులు ప్రారంభించాలని కోరారు.భూమి కోల్పోయిన రైతులకు సరిఅయిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.జిల్లా రైతుల అభివృద్ధి కోసం ఎవరు కూడా రాజకీయ జోక్యం చేసుకోకుండా రైతులకు నచ్చ చెప్పి వారికి తగిన నష్టపరిహారం ఇప్పించాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణ ఆమోదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే జిఎంఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ఎస్సి ఏబిసిడి వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదింపజేసినందుకు దేవరకద్ర నియోజకవర్గంలో పాత బస్టాండ్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసిన కాంగ్రెస్ పార్టీ మాదిగ దండోరా నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుంచి వర్గీకరణకై పోరాటము చేస్తున్నాము అందుకుగాను ప్రభుత్వం మా యొక్క సమస్యలను గుర్తించి వర్గీకరణ చేసినందుకు దండోరా తరపున ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు.సాయిబాబా దేవరకద్ర మండల అధ్యక్షులు రాము , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొగిలన్న, బక్క రాములు , పట్టణ అధ్యక్షులు రామాంజనేయులు, కోన రాజశేఖర్ ,వెంకట నరసింహులు, కోట్ల జ్ఞానేశ్వర్ , కథలప్ప.తదితరులు పాల్గొన్నారు.

## కులగణనలో బిసిలకు అన్యాయం జరిగింది, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కులగణనలో బీసీ జనాభా కు తీవ్ర అన్యాయం జరిగింది అని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ ఒక ప్రకటన చేశారు. బుధవారం బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణనలో అనేక అవకతవకలు జరిగినవని, సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించలేదని, రాష్ట్రంలో సుమారు 60శాతం జనాభా ఉన్న బీసీ కులాల ప్రజలను తప్పుగా వారిని 42 శాతం జనాభా గా చూపడం చాలా అన్యాయం అన్నారు.కుల గణన సర్వే చేసే అధికారులు, సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లకుండా ఏదో ఒక చోట కూర్చొని కొంత మంది వివరాలు సేకరించి నివేదిక లు ఇచ్చారని. వాటిని ప్రామాణికంగా తీసుకొని ఇలాంటి తప్పుడు సమాచారం ఇవ్వడం ముమ్మాటికీ తెలంగాణ బీసీ సమాజానికి తీవ్ర అన్యాయం తో పాటు నష్టం చేస్తున్నారు అని, దీనిని తాము తీవ్రంగా కండిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల భారీ ర్యాలీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ చేపట్టారు మున్సిపల్ టౌన్ హాల్ నుండి,గడియారం చౌరస్తా, పాత బస్టాండ్, తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా చేపట్టిన ధర్నాలో సిఐటియు, ఏఐటీయూసీ ,టి యు సి ఐ, ఏఐ కేస్, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి ,పి సురేష్, అల్వాల్ రెడ్డి,అరుణ్ కుమార్, వెంకటేష్ , సాంబశివుడు మోహన్, కొండారెడ్డి, లక్ష్మయ్య ,జగన్, దీప్లా నాయక్, గోపాల్ నాయక్, రంగయ్య ,వర్దగాలన్న సాధన , చంద్రకాంత్, రాజ్ కుమార్ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక, కర్షక ,వ్యవసాయ కూలీలకు మొండి చేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ తో కార్మికులను నిలువునా మోసం చేస్తుందని, రైతులకు గిట్టుబాటు ధర ప్రకటించలేదని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ బడ్జెట్ తగ్గించి మోసం చేసిందని విమర్శించారు, కార్పొరేట్ శక్తులు, అదానీ అంబానీలకు బడ్జెట్లో రాయితీలు కట్టబెట్టిందని ఆరోపించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం తన విధానాలను మార్చుకొని ప్రజానుకుల కార్మిక, రైతు అనుకూల విధానాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## బావిలో పడి కుమారుడు మృతి



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** కొడుకు ఎదిగి ఆదరిస్తాడనుకున్న తల్లిదండ్రులకు కడుపుకోతనే మిగిలింది. మండలంలోని మద్దూరు గ్రామానికి చెందిన గొల్ల నాగరాజు కుమారుడు కురుమూర్తి( 15) మేకలు కాస్తుండేవాడు.బుధవారం అమరచింత మండలం చంద్రప్ప తాండ శివారులోని వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లగా బావిలోనే మూర్ఛ రావడంతో మృతి చెందాడు.దీంతో చేతికందిన కొడుకు అకాల మరణం చెందడం తో తల్లిదండ్రులు, బంధువుల బోధనలు పలువురుని కంటతడి తెప్పించాయి.గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## రేషన్ కార్డుల మంజూరిపై కార్యదర్శులకు అవగాహన సమావేశం



**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రేషన్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికపై మండల పంచాయితీ కార్యదర్శులకు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కార్తీక్ కుమార్ అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ. ఆయా గ్రామాలలో నూతనంగా పెళ్లి చేసుకొని రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మొట్టమొదటగా భార్యాభర్తలిద్దరూ తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులలో తమ పేర్లను ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయాలలో తొలగించుకున్నట్లయితేనే నూతన రేషన్ కార్డు మంజూరు చేయడం సాధ్యమవుతుందన్నారు. పాత రేషన్ కార్డులలో వారి పేర్లను తొలగించకపోతే నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేమన్నారు . అలాగే వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు జిరాక్స్ లను జత చేసి ఆయా గ్రామాలలో కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని ఎవరు ఇలాంటి అపోలు చెప్పిన ప్రజలు నమ్మొద్దని తాసిల్దార్ సూచించారు. కార్యదర్శులు విధిగా ఆధార్ కార్డులు సేకరించి వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ , ఆ గ్రామ కార్యదర్శులు ఫయాజ్ , గిరి , భాస్కర్, పాల్గొన్నారు.

## పలు అనుమానాలతో పూడ్చిన మృత దేహానికి శవాపరీక్ష





**రేవల్లి మేజర్ న్యూస్ :** కూతురి మృతి పై పలు అనుమానాలు ఉన్నాయని మృతురాలి తల్లి శాంతమ్మ స్థానిక రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఈనెల 3న ఫిర్యాదు చేయడంతో రెండు నెలల క్రితం ఉరి వేసుకుని మృతి చెందిన కుమార్తె మృతదేహాన్ని బుధవారం వెలికితీసి శవపరీక్ష చేసిన సంఘటన నాగపూర్ గ్రామంలోని చోటుచేసుకుంది. ఏఎస్ఐ మల్లయ్య వివరాల ప్రకారం నాగపూర్ గ్రామానికి చెందిన రేమద్దుల లక్ష్మి (24) అనే మహిళకు భర్త ఈశ్వర్ ట్రాక్టర్ డ్రైవర్ పనిచేస్తున్నాడు, వారికి ఇద్దరు కొడుకులు, ఒక కుమార్తె ఉంది. గత సంవత్సరం డిసెంబర్ నెల 5 తేది న వరి నాట్లకు వెళ్లిన తన కూతురు సాయంత్రం 6 గంటల సమయంలో ఇంటి దగ్గర కనిపించిందన్నారు. ఆ తర్వాత రాత్రి 8 గంటల నుండి కనిపించలేదని , ఆమె ఆచూకీ కోసం అదే గ్రామానికి చెందిన తల్లిదండ్రులు, భర్త వెతకగా రాత్రి సమయంలో లక్ష్మి జాడ దొరకలేదు. మరుసటి రోజు తన కూతురు ఊరు చివరన ఉన్న చెట్టుకు చీరతో ఉరేసుకొని మృతి చెందినట్లు కనిపించింది. తన కూతురు ఏవో సమస్య లతో ఉరి వేసుకుని చనిపోయిందని బాధలో తల్లి దండ్రులు, ఆమె కుటుంబ సభ్యులు ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. కానీ కొద్దిరోజుల తర్వాత మృతురాలి తల్లికి తన కూతురు ఎందుకిలా చేసిందని, పలు అనుమానలు రావడంతో ఈ నెల 3 తేదీన రేవల్లి పోలీస్ స్టేషన్లో లక్ష్మి తల్లి శాంతమ్మ ఫిర్యాదు చేశారు. దానిపై కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం స్థానిక మండల తాసిల్దార్ లక్ష్మీదేవి సమక్షంలో ఇంచార్జ్ ఎస్ఐ జగన్మోహన్ ఆధ్వర్యంలో గ్రామ మున్సిపాలిటీ కార్మికులతో మృతి దేహాన్ని సమాధి నుండి బయటకు తీసి పంచనామా చేసి, ఫోరెన్సిక్ డాక్టర్లు శవపరీక్ష చేశారు.శవపరీక్ష రిపోర్ట్ ఆధారంగా తదుపరి చర్యలు తీసోకుంటామని అధికారులు వెల్లడించారు.

## మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన




**మక్తల్ మేజర్న్యూస్:** అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికులకు సామాజిక భద్రత కల్పిస్తామని చెబుతూ వచ్చిన మోడీ ప్రభుత్వం భద్రత కల్పించకపోగా కార్మిక హక్కులపై దాడులకు పాల్పడుతుందని ఏఐటీయూసీ యూనియన్ జిల్లా కార్యదర్శి టి. నర్సిములు అన్నారు. బుధవారము పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అసంఘటిత రంగ కార్మికుల సమస్యపై శ్రామిక సంక్షేమాన్ని విస్మరించిన మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం తెలపడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నారాయణపేట జిల్లా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి నర్సిములు మాట్లాడుతూ దేశ సంపద ఉత్పత్తిలో శ్రమశక్తిని ధారపోస్తున్న అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మిక వర్గానికి కేంద్ర బడ్జెట్లో నిరాశను మిగిల్చింది వారికి సామాజిక భద్రత కల్పించే విధంగా ఈఎస్ఐ పిఎఫ్ గ్రాడ్యుటి పథకాలను విస్తరింప చేస్తామని మోడీ పదేపదే చెబుతున్నప్పటికీ వాటిని ఆదుకొనుటకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించలేదు కనీసం వారికి ఉద్యోగ భద్రత కనీస వేతన విధానాన్ని అమలుపరిచే విధంగా చర్యలు లేవు జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కోట్ల మంది గ్రామీణ కార్మికులకు గ్రామీణ అభివృద్ధి పనులను గత బడ్జెట్లో 60 వేల కోట్లు కేటాయించారు ఆ తర్వాత అదనపు నిధులు కేటాయించారు వాస్తవానికి వ్యవసాయ రంగానికి బడ్జెట్ తక్కువనే కేటాయించడం జరిగింది వలసలు తగ్గించడం గ్రామీణ ప్రాంతాల్లో తగినంత ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ స్కీం లక్ష్యమైనప్పటికీ నిధులను పెంచకపోవడంతో ఉపాధి అంతంతమాత్రంగానే ఉన్నది ప్రధాని నరేంద్ర మోడీ మొదటి నుంచి స్వదేశీ విదేశీ పెట్టుబడిదారులను గత పది సంవత్సరాలుగా అనేక రాయితీలు ఇస్తూ వస్తున్న సంగతి తెలిసింది ఈ బడ్జెట్ లో కూడా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించే విధంగా కార్పొరేట్లకు అనేక సౌకర్యాలు కల్పిస్తూ సబ్సిడీలు ఇస్తూ కార్మిక కర్షకులకు ఏమాత్రము బడ్జెట్ కేటాయించకపోవడం చాలా దారుణమైన విషయము అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు శివయ్య, మణెమ్మ, చంద్రమ్మ, మల్లమ్మ, కేశవ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన విద్యా ప్రమాణాలతో విద్యను బోధించాలి



**కృష్ణ మేజర్న్యూస్:** ఉపాధ్యాయులు నూతన విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు విద్యను బోధించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ తెలిపారు. బుధవారం మండలంలోని ముహరి దొడ్డి ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. 40 రోజుల యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా 40 రోజుల యాక్షన్ ప్లాన్ ను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్క ఉపాధ్యాయులు తప్పనిసరిగా టీచింగ్ డైరీని రాయలన్నారు. విద్యార్థులతో వర్క్ షీట్స్ ను పూర్తి చేయించి,భోధన సమయంలో టిఎల్ఎం ఉపయోగించాలన్ని సూచించారు. ఒక పీరియడ్ ను తప్పక గ్రంథాలయానికి కేటాయించాలన్నారు. అంతకుముందు 4వ తరగతి విద్యార్థులను నేను గోదావరి అనే పాఠ్యాంశం సంబంధించిన ప్రశ్నలకు విద్యార్థుల ద్వారా బోర్డు పై సమాధానాలు రాయించి విద్యార్థుల అభ్యస,సామర్థ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. బేస్ లైన్ ,మిడ్ లైన్ మార్కులను ఆన్లైన్ నమోదు చేయాలన్నారు. విద్యార్థుల్లో అభ్యాస, సామర్థ్యాలు మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఆనంతరం వంటగది పరిశుభ్రతను పరిశీలించి, గదిలో భద్రపరిచిన బియ్యం, కూరగాయలు, ఆహార ధాన్యాల నాణ్యతలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజన అందించాలని సూచనలు సలహాలు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు ఎంఆర్. అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల జనాభా లెక్కను పునః సమీక్షించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం సేకరించిన బీసీ జనాభా లెక్కల పై పార్టీలు ప్రజా సంఘాల అనుమానాల దృష్ట్యా పున సమీక్షించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జె రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తి ఆఫీసులో సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడారు. సమగ్ర కుటుంబ సర్వే లో బీసీల జనాభా ఒక కోటి 85 లక్షలు ఉండగా, 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వ సర్వేలో కోటి అరవై నాలుగు లక్షలు గా తేలిందన్నారు. బీసీ జనాభా 21 లక్షలు తగ్గినట్లు తేలిందన్నారు. 10 ఏళ్లలో జనసంఖ్య పెరిగాలే తప్ప తగ్గే అవకాశం లేదన్నారు. అంతేగాక హైదరాబాద్, మరికొన్ని ప్రాంతాల్లో 50 శాతం మంది సర్వే సిబ్బందికి సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు అన్నారు. వారి లెక్కలను కూడా సేకరించాలన్నారు. ప్రస్తుతం సేకరించిన జనాభా ప్రకారం బీసీలకు అభివృద్ధి నిధులు కేటాయిస్తే, తప్పు లెక్కల వల్ల బీసీలకు నష్టం జరుగుతుందన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తామన్నారని, చట్టబద్ధత కల్పించాలంటేఅసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఆమోదం పొందాలన్నారు. అలాంటి తీర్మానం ఏది అసెంబ్లీలో చేయలేదన్నారు. దీనివల్ల 42 శాతానికి చట్టబద్ధతపై సందేహాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం సేకరించిన బీసీ జనాభా ఆధారంగా బీసీ యాక్షన్ ప్లాన్ తెస్తారా, బీసీలకు ఆ మేరకు నిధులు కేటాయిస్తారా అన్నది ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పలేదన్నారు. ఆసరా పింఛన్ కోసం పెట్టుకున్న అర్హులు మూడేళ్లుగా పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించాలన్నారు. ఏడాదికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పారని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండవ ఏడాదిలోకి అడుగుపెట్టిందన్నారు. గత ప్రస్తుత సంవత్సరాలకు కలిపి 7000 నియోజకవర్గానికి ఇవ్వాలన్నారు. వారం రోజుల్లో రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఐ నాయకులు గోపాలకృష్ణ, చిన్న కుర్మయ్య, శాంతన్న తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజా పూర్ మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలకేంద్రానికి చెందిన పాలుకొండ బాలమణి(78)అనారోగ్యంతో మరణించడం జరిగింది.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అల్లె శ్రీనివాస్, మాజీ ఎఎంసి డైరెక్టర్ పెద్దకుర్వ అల్లె తిరుపతయ్య, గొర్ల సంఘం సెక్రెటరీ కొంగళ్ళ శ్రీను, శివయ్య, మణికంఠ, గజ్జి శివ, గంగోలి, సున్నప్ప యాదయ్య, నర్సిములు, రాములు,చిన్న వెంకటయ్య, గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్ష డప్పుల చప్పుడు వేల గొంతుకల కార్యక్రమానికి డప్పులు అందించిన కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల అణగారిన వర్గాలకు చెందిన మాదిగ మరియు మాల సోదరులు.లక్ష డప్పులు వేల గొంతుకలు. కార్యక్రమానికి తరలి వెళుతున్న సందర్భంగా మాల మాదిగ సోదరులు జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ గారిని అడిగిన వెంటనే జిఎంఆర్ గారి ఆదేశాల మేరకు తన వంతు సహాయంగా దేవరకద్ర మండల దళిత సోదరులకు జీకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనవంతు సహాయంగా 22 డప్పులను అందజేశారు ఈ. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు.సాయి బాబా. దేవరకద్ర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు చెన్నప్ప .రాజు గౌడ్ .నాగారం ఎస్సీ సెల్ అధ్యక్షులు రాము .తుట్ల వెంకట్ నర్సింలు .రాజు . హరిజన్ తిమ్మన్న . జీనుగు వెంకటయ్య .సాయిలు. మరియు బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కుల గణన చారిత్రాత్మకం

### ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన బీసీ కుల గణన చారిత్రాత్మకమైనదని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో స్వాగతించారు. గతములో సమగ్ర కుటుంబ సర్వే ఒక్కరోజులో చేశామని గొప్ప గా చెప్పి నాటి పాలకులు సర్వే వివరాలను ప్రకటించక పోయిందన్నారు.వేలాది ఉపాధ్యాయ, ఉద్యోగులు ఇంటింటికీ తిరిగి కులాల వారీగా స్పష్టమైన సమాచారం తో సర్వే రిపోర్ట్ సమర్పిస్తే అది బోగస్ రిపోర్ట్ అని చించివేయడం పట్ల ఉద్యోగ , ఉపాధ్యాయులకు తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. కులగణన ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించి నిధులు కేటాయించాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## అజిలాపూర్ గ్రామం గ్రామంలో రేషన్ కార్డుల ఇంటింటి సర్వే : దేవరకద్ర తాసిల్దార్ కృష్ణయ్య



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని అజిలాపూర్ గ్రామంలో బుధవారం నాడు దేవరకద్ర మండల తాసిల్దార్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంటి సర్వేలోనా ప్రతి ఒక్క కుటుంబాన్ని ఇంటింటా సర్వేలో పాల్గొని రేషన్ కార్డులు లేని వారి పేర్లు సర్వేలో నమోదు చేసుకున్న వాటిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**అలంపూర్ మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగిందని ఆలంపూర్ మండల బిజెపి అధ్యక్షులు గొంగుల ఈశ్వర్ అన్నారు. బుధవారం రోజు అలంపూర్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం దగ్గర ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విగ్రహానికి బిజెపి కార్యకర్తలతో కలిసి ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా గొంగల ఈశ్వర్ మాట్లాడుతూ , ముఖ్యంగా బడ్జెట్లో రైతులకు పేదవారికి చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలకు అనేక ప్రోత్సాహకాలు ఇచ్చినందుకు ముఖ్యంగా రైతులకు రుణాల పరిధి మూడు నుంచి ఆరు లక్షల పెంచినందుకు గాను పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఇందులో ముఖ్యంగా అలంపూర్ మండల అధ్యక్షుడు గొంగోల్ల ఈశ్వర్ టౌన్ ప్రెసిడెంట్ శరత్ బాబు రాజశేఖర్, మహిళా మోర్చా మధురవాణి రాష్ట్ర ఓబిసి ప్రోగ్రాం కోకన్వీనర్ నాగమల్లయ్య మాజీ మండల అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కుమ్మరి రాముడు టౌన్ ఉపాధ్యక్షుడు మద్దిలేటి, బూతు అధ్యక్షులు కృష్ణ, సత్య రెడ్డి, పరశురాముడు ,టౌన్ జనరల్ సెక్రెటరీ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో బడ్జెట్ సమావేశం



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 2025 – 26 ఏడాదికి గాను జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. అడ్డాకల్, నవబ్ పేట శాఖ గ్రంథాలయాల నూతన భవనాల నిర్మాణాలకు నిధుల కేటాయింపు పై చర్చించారు. రాజాపూర్, మూసాపేట్ ప్రాంతాల్లో నూతన గ్రంథాలయాల నిర్మాణాలపై చర్చించారు. గ్రంథాలయ భవనాల నిర్మాణాలకు 30 లక్షలు, పుస్తకాల కొనుగోలుకు ఐదు లక్షలు, ఫర్నిచర్ కొనుగోలుకు 40 లక్షలు, పౌర పట్టణ మందిరాలు ఏర్పాటు కోసం 45 లక్షలు మొత్తం 2.50 కోట్లు ఖర్చు చేసేందుకు తీర్మానాలు ప్రతిపాదించి ఆమోదించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, పాలకవర్గ సభ్యులు డిపిఆర్ఓ శ్రీనివాస్, ఎండి హనుమాన్, సంపత్ కుమార్, డిపిఒ రాజేష్ పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఏఎస్సై ఆంజనేయులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏ ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో బుధవారం నా య ం ర ్ం నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేసి 11 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ ఏ ఎస్సైఆంజనేయులు మాట్లాడుతూవాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రంగం లో విస్తృత పరిశోధనలు చెయ్యాలి - వీసీ ఆచార్య జి ఎన్ శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** బుధవారం పరిపాలన భవనం లో వీసీ శ్రీనివాస్ ,రిజిస్ట్రార్ చెన్నప్ప, ఓఎస్డీ డా మధుసూదన్ రెడ్డిలతో కలిసి డా ప్రభాకర్ రెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ,ఫార్మాస్యూటికల్ రంగంలో నూతన పోకడలను గ్లోబల్ రెగ్యులేటరీ నియమనిబంధనలు మరియు అడ్వాన్స్డ్ టాపిక్స్‌లి అనే పుస్తకం, రెగ్యులేటరీ వ్యవహారాల సార్వత్రిక దృష్టిలో సంక్షిప్తంగా ఉన్న పరిసరాలను పరిష్కరించడానికి రూపొందించిన ఒక సంపూర్ణమైన వనరును అందిస్తుందని,ఈ బుక్ ఫార్మాస్యూటికల్ రెగ్యులేటరీ ప్రపంచంలో కీలకమైన అనేక అంశాలను లోతుగా పరిశీలిస్తుందని,కొత్త మందులు మార్కెట్లోకి తీసుకురావడంలో వివిధ దశల నుంచి పోస్ట్–మార్కెటింగ్ సర్విలెన్స్ వరకు క్లినికల్ డ్రగ్ అభివృద్ధి ప్రక్రియ గురించి అవగాహన అందిస్తుందని, లైబ్రరీ లో ఈ బుక్స్ ఉంచాలని అన్నారు. రిజిస్ట్రార్ చెన్నప్ప మాట్లాడుతూ ,ఈ బుక్స్ బి ఫార్మసీ, ఎం ఫార్మసీ విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో డా ప్రవీణ ,డా కరుణాకర్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి ,డా శిలాస్ ,డా వెంకటేష్, పీఆర్ఓ డా రవికుమార్ లు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతనఎంపీడీవో



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలానికి నూతన ఎంపీడీవో గా బ్రహ్మచారి మంగళవారం బదిలీపై విచ్చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. తాడూరు మండల ఎంపీఓ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వంగూరు మండల ఎంపీడీవో గా పూర్తి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను శాలువాతో సన్మానించడం జరిగింది. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న విజయ భాస్కర్ జిల్లా పరిషత్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లు సుపరింటెండెంట్ హమీద్ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు, ఏటీయం వద్ద లావాదేవీలు చేసే కస్టమర్లు అప్రమత్తంగా ఉండా. ఎస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి.



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో యస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మక్తల్ యస్.బి.ఐ బ్యాంక్ వద్ద పరిసరాల్లో ఉన్న ప్రజలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనంతరం బ్యాంకుల వద్ద కస్టమర్లకు లావాదేవీలు జరిపే సమయంలో అమౌంట్ ఇంటికి తీసుకెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... బ్యాంకులలో, ఏటీఎంలో వద్ద ప్రతిరోజు లావాదేవీలు జరపడానికి వచ్చే కస్టమర్లు అప్రమత్తంగా ఉండాలని, అధిక మొత్తంలో డబ్బులు డ్రా చేసే సమయంలో, తీసుకొని వెళ్లే సమయంలో ఏమరపాటుగా ఉండరాదని తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. బ్యాంకు వచ్చే ప్రజలు కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని ఎక్కువ మొత్తంలో డబ్బులు ఉంటే ఇద్దరు ముగ్గురు ఉండి తగిన జాగ్రత్తలు పాటించాలని ఎస్ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు.

## రేషన్ షాప్ లో బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చెయ్యాలి. క%శీ%టెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బుధవారం వనపర్తి పట్టణ%శీ% లో వనపర్తి క%శీ%టెస్టడ్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ మాట్లాడుతూ రేషన్ షాపులో బియ్యం నాణ్యతను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాప్ లో పూర్తిస్థాయి లో నిత్యవసర ఆహార సరుకులను అందించాలని కోరారు. గతం లో రేషన్ షాప్ లో బియ్యం, కంది పప్పు, నూనె, చక్కెర, గోదుమలు, చింతపండు,కారం తదితర వస్తువులను 100 నుంచి 140 రూపాయలకు నిత్యవసర వస్తువులను అందించే వారు కానీ ప్రస్తుతం అవి ఏవీ అమలు కావట్లేదు దీని ద్వారా ఒక సగటు నలుగురు ఉన్న కుటుంబానికి 2000 నుంచి 5000 వరకు ఆర్థిక భారం పడుతు%శీ%ది. ప్రజలు అధికారులకు, నాయకులకు చెప్పిన పట్టించుకుంటలేరని ప్రస్తుతం లావు బియ్యం అందజేస్తున్నారని సన్న బియ్యం అందించాలని కోరారు నిరుపేదలకు కనీసం పౌష్టికాహారం కొనుక్కొని తినలేని నిరుపేదలకు రేషన్ షాపులలో అందించాలని ఆయన కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ కు పాలభిషేకం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ఎస్సి బిసి పట్టణ కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పట్టణంలోని అంబేద్కర్ కూడా పాలాభిషేకం నిర్వహించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతేకమైన సానుకూలంగా చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందని పట్టణ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ ఏర్పుల నాగరాజు , ఓబీసీ పట్టణ ప్రెసిడెంట్ బండి మల్లేష్ యాదవ్ ప్రభుత్వం నికి ప్రతేకమైన ధన్యవాలు తెలిపారు. తెలంగాణ రాష్టంలో వర్గీకరణ ,బీసీ కులగనన చేయడం చాలా ఉందని అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం నికి అన్ని విదల సహకరిస్తామని తెలిపారు బహుజన వర్గాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి. జిల్లా అధ్యక్షులు, దేవర్కద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి. అలాగే మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి ప్రతేకమైన ధన్యవాదాలు తెలిపారు. అన్నివర్గాలకు సామానంగా న్యాయం చేయాలనీ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ. మహేష్. జగదీష్. రాంచంద్రయ్య. గంజి ఆంజనేయులు. మురలీదార్ గౌడ్. సంగీత శంకర్. అగ్బర్. శ్రీనివాస్. సంజీవ్ కుమార్. సిరిగిరి మురళి. టంకర కృష్ణయ్య. పిర హమ్మద్. చంద్రమౌళి. ఆంజనేయులు. చుక్క యాదయ్య. టీ. నాగయ్య. రాము వరికుంట. శ్రావణి. నర్సింహా. ఫైసల్. నక్క కుమార్. కిరణ్. జహిర్. అలీమ్. ఫహీమ్. నక్క శ్రీను. అలీ. తదితరులు పాల్గొన్నారు.

## గంధం రవికుమార్ ని పరామర్శించిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన గంధం రవికుమార్ ని పరామర్శించిన టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన మున్సిపల్ వాటర్ లైన్మెన్ గంధం రవికుమార్ కి వారం రోజుల క్రితం గుండెపోటు రావడంతో రవికుమార్ ని కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి గంధం రవికుమార్ కి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో స్టంట్ వేయడం జరిగింది గంధం రవికుమార్ మంచిగా కోలుకొని వనపర్తి కి రావడంతో విషయం తెలుసుకున్న 21 వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు మహిళా నాయకురాలు గంధం చిట్టెమ్మ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ నెంబర్ గంధం నాగరాజు పెద్దమందడి మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి వార్డుకు చెందిన మహిళలు అందరూ కలిసి గంధం రవికుమార్ ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారు త్వరగా కోలుకోవాలని మనోధైర్యం ఇవ్వడం జరిగింది 21వ వార్డుకు చెందిన మహిళలు కళావతి, భాగ్యమ్మ, గంధం నీలమ్మ, గంధం వెంకటమ్మ, భారతమ్మ, గంధం చెన్నమ్మ, తలారి కిష్టమ్మ గంధం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ దగ్ధం



- ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం
- ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన గైడెన్స్‌కు వ్యతిరేకం
- ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు వెంటనే విరమించుకోవాలి
- మాల సంఘాల జేపీసీ రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నర్సింహయ్య

**మహబూబ్నగర్ మేజర్న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వన్ మెన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టును అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మాల మానాడు రాష్ట్ర అధ్యక్షులు, మాల సంఘాల జేఏసీ రాష్ట్ర కో చైర్మన్ మంత్రి నర్సింహ్మయ్య, జెఎంఐ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుమర్ల నిరంజన్, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానుగడ్డ యాదయ్య, జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి లు మాట్లాడుతూ ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన గైడెన్స్ వ్యతిరేకంగా కులగనన చేయకుండా ఏ విధంగా ఎస్సీ వర్గీకరణ చేస్తారని ప్రశ్నించారు. ఏ గ్రామంలో క్షేత్రస్థాయిలో ఏ కులాలు వెనుకబాటు గురైనయో సరైన అధ్యయనం చేయకుండా ఏ కులాల జనాభా ఎంత ఉందో తేల్చకుండా వన్ మ్యాన్ కమిషన్ ఇచ్చిన రిపోర్టు తప్పుల తడక అని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 1932లో మాత్రమే కులగనన జరిగిందని అప్పటి నుండి ఇప్పటివరకు జనాభా లెక్కలు మాత్రమే జరిగాయని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఏ విధంగా 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేస్తారని మండిపడ్డారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల జనాభాను తక్కువ చూపుతూ ఓసిల జనాభాని ఎక్కువ చూపడం వలన ఈ డబ్ల్యూ సి రిజర్వేషన్లను కాపాడుకోవడానికి మాత్రమే ఎస్సీ వర్గీకరణ చేస్తున్నారని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలను వారి ఉపకులాలుగా వర్గీకరించాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 342ను సవరణ చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. పంజాబ్, తమిళనాడు, హర్యానాలో ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని జనాభా దాకా ప్రకారం పెంచి వెనకబడిన ఉపకులాలకు కేటాయించి వర్గీకరించారని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేంద్రం దేశవ్యాప్తంగా కులగణన చేసిన తర్వాతనే ఎస్సీ వర్గీకరణ చేయాలని, నేటి జనాభా దామాషా ప్రకారం 15% నుండి 20 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణను వెంటనే రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన మాలలను తక్కువ చూపెడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం తగదని హెచ్చరించారు. లేనిపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారంలో కూర్చోబెట్టిన మాలలు మీ కుర్చీ దింపడం తధ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు విరమించుకొని రాజ్యాంగ పరిరక్షణకై, రాజ్యాంగం బద్దంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ, జేఎంఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కంచిమి గోపాల్, తెలంగాణ మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మంత్రి చెన్నకేశవులు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బ్యాకరి చెన్నకేశవులు, మాలమ్మ నాడు వర్ధిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డబ్బా రాములు, కుమ్మరి జిల్లా ఉపాధ్యక్షులు బాగా శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వెంకట్ రాములు ,తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాడం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు పత్తి శ్రీను, పత్తి బాలరాజ్, పట్టణ అధ్యక్షులు సాతర్ల శివకుమార్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు- గండీటి చిన్న. జిల్లా ప్రధాన కార్యదర్శి-పత్తి మహేందర్. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్- గోనెల ఆనంద్. జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగరి సత్తయ్య. జిల్లా కార్యదర్శి- బెండ మున్నయ్య. జిల్లా సహాయ కార్యదర్శి- గాజ వెంకట్రాములు. జిల్లా నాయకులు ధర్పల్లి రాజు, గాజ రవి. పత్తి అంజి. టంకర, పత్తి శివ తిరుపతయ్య కిరణ్ క్రిష్ణ. మరియు వివిధ మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు జాతికి నష్టం



- ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాన్ని విరమించుకోవాలి
- జాతీయ మాలమహానాడు రాష్ట్ర కో-ఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి

**పాలమూరు మేజర్ న్యూస్:** రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు ప్రజలకు తీవ్ర నష్టమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కోఆర్డినేటర్ బ్యాగర్ వెంకటస్వామి అన్నారు. జాతీయ మాల మహానాడు, మాల ఉద్యోగుల సంఘం, ఇతర ప్రజా సంఘాలతో కలిసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ పేరుతో దళితులను విభజించే కుట్రలను వెంటనే విరమించుకోవాలని బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు రాజీనామా చేసి తెలంగాణ సాధించుకున్నట్లే ట్లే, దళితుల ఐక్యత కోసం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల అభివృద్ధి కోసం హక్కుల సాధన కోసం మాల ఎమ్మెల్యేలు, ఎంపీలు మంత్రులు,ముక్కుమ్మడిగా పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గండీటి చిన్న,పత్తి మహేందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోనెల ఆనంద్,జిల్లా ఉపాధ్యక్షులు బ్యాగరి సత్తయ్య,,బెండ మున్నయ్య, వెంకట్రాములు.రవి. పత్తి అంజి. మురళి. కిరణ్ క్రిష్ణ. మరియు వివిధ మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్..!! కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘల నిరసన



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందుజాయింట్ ఫ్లాట్ ఫార్మ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్, కిసాన్ సంయుక్త మోర్చా వ్యవసాయ కార్మిక సంఘాల ఆద్వర్యంలో బుధవారం రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో కార్మిక వర్గ యొక్క డిమాండ్లను పరిష్కరించకపోగా కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేశారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్మడానికి సులువు చేసినది. భీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలను అనుమతించడం బిజెపి నేతల దేశ భక్తి ఎక్కడుందన్నారు. వీటితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను కేవలం కొంతమంది కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఈ బడ్జెట్ ను తయారు చేశారన్నారు కార్మిక వర్గం యొక్క హక్కులను నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా హరించే ప్రయత్నం చేస్తుంది. దేశంలో ఉత్పత్తి రంగంలో కీలకమైన రైతులు,వ్యవసాయ కార్మికులు, సంఘటిత కార్మికులు అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా ఈబడ్జెట్రూపొందించారన్నారుఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి మాస్ లైన్ జిల్లా నాయకులు కాశీనాథ్ సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్‌రాం టియుసిఐ జిల్లా కార్యదర్శి నర్సింహా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి సలీం, ప్రశాంత్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి,ప్రగతి శీల రైతు సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి బాయికాడి యాదగిరి, నారాయణ, సిఐటియు జిల్లా నాయకులు బొమ్మన్‌పాడ్ బాల్ రామ్ పాల్గొన్నారు ఆయా సంఘాల నాయకులు వెంకట్రాములు హాజీ, నరహరి, మోహన్, పవన్, రాములు, మజార్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన నివేదికతో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం : సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**మక్తల్ మేజర్న్యూస్:** అసెంబ్లీలో కుల గణన ఎస్సీ వర్గీకరణ నివేదికను ప్రవేశపెట్టడంతో పాటు శాసనసభ, శాసనమండలి సభలో ఆమోద ముద్ర వేయడంతో పట్టణ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుతూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కుల గణన, ఎస్సీ వర్గీకరణ సర్వేతో రాష్ట్రంలోని అన్ని కులాలకు ఎంత మేరకు ప్రాధాన్యం ఉందో అందరికీ తెలియజేశారని.. ఈ సందర్భంగా అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నివేదిక దోహద పడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప మిగతా ఇలాంటి సర్వేకు అధికారిక ముద్రలేదని.సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన కులగన సర్వేకు మాత్రమే అధికారికమైనదని దీనికి ప్రజా ప్రభుత్వ ఆమోదముద్ర ఉందని అన్నారు. దేశంలోనే కుల గణన సర్వే ను చేపట్టి.. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించిన తొలి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని, తొలి సీఎం రేవంత్ రెడ్డి అని ఆయన చరిత్రలో నిలిచిపోతారని నాయకులు కొనియాడారు. భవిష్యత్తులో కులగనన సర్వే విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక బెంచ్ మార్కుగా మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్ కుమార్, టౌన్ అధ్యక్షులు రవికుమార్, గొల్లపల్లి నారాయణ, కావలి హరి,కావలి ఆంజనేయులు,పూజ శివ, వాకిటి హనుమంతు, ఎండి ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ మహాదేవ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



**మదనపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ మహదేవ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో వెంకటనారాయణ, వడ్డేకృష్ణ, విజయ్, తిరుపతి రెడ్డి, హనుమాన్ రావు, రవీందర్ రెడ్డి, సాయిబాబా, ఆవుల రాఘవేందర్, రాములు, తాతయ్య, వడ్డే బాలస్వామి, శ్రీను, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి. డిఇఓ రమేష్ కుమార్



**వంగూరు మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల తో పాటు మిగతా విద్యార్థులందరూ మంచి ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం మండలంలోని డిండి చింతపల్లి నిజాంబాద్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు.

## సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి అలంపూర్ ఎస్సై వెంకటస్వామి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలకు ఎవరైనా గురి అయితే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని అలంపూర్ ఎస్ఐ వెంకటస్వామి తెలిపారు. బుధవారం రోజు ఆలంపూర్ పట్టణ కేంద్రంలోని ప్రజలతో కలిసి అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై. వెంకటస్వామి మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ,ప్రజలు సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా బాధితులు సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 కు ఫోన్ చేయాలని తెలిపారు. లేదా మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి సైబర్ నేరగల నుండి తాము నష్టపోయిన డబ్బులను వెంటనే రికవరీ అయ్యేవిధంగా పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యుగంధర్, అశోక్ ,రాజు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న పై చర్యలు తీసుకోవాలి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితో పని చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ పైన ముఖ్యమంత్రి పైన తీన్మార్ మల్లన్న వాక్యాలు చేయడం ఖండిస్తున్నామని వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ తెలిపారు బిసి కుల గణన ఏ బి సి డి వర్గీకరణ పై ప్రభుత్వం పని చేస్తుంటే బిసి ముసుగులో కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రభుత్వ పథకాలపై మల్లన్న మాట్లాడడం సరైనది కాదని తెలిపారు బీసీల అభ్యున్నతి కోసం పనిచేస్తున్న ఆర్ కృష్ణయ్య ను వాక్యాన్నించడం సమంజసం కాదని అన్నారు.

## అడ్డాకులలో ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు



**అడ్డాకుల మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షఫీ అహ్మద్ కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## కులగణను అమలు చేయడం చారిత్రాత్మకం

### - రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్న మండల కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలో దేవరకద్రఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశనుసారం మండల కేంద్రంలో సంబరాలు జరిపారు. ఈ సంధార్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గత 30 సం"ల నుండి పోరాటం చేసిన ఫలితమే %ూజ% వర్గీకరణ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం నేడు క్యాబినెట్లో మరియు అసెంబ్లీలో వర్గీకరణ బిల్లును మూడు గ్రూపులుగా విభజించి . 1గ్రూప్%ూా% 1% సంచార జాతులు 2 గ్రూపు %దీ% 9% మాదిగ మాదిగ ఉపకులాలు. 3గ్రూప్ %జ% 5% మాల మాల ఉప కులాల బిల్లు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదే విధంగా తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని. సమాజ అభివృద్ధికి ఈ నివేదిక ఒక దిక్సూచిలా, ఒక మాడల్ డాక్యుమెంట్‌లా మారుతుందనీ. సమాజంలో మా లెక్కలు తేల్చాలని ఏడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బలహీన వర్గాలు, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా పకడ్బందీ ప్రణాళికతో ఏడాది కాలంలో సర్వేను విజయవంతంగా పూర్తి చేసి. రాష్ట్రంలో అమలు చేయబోయే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి కార్యక్రమాలకు, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలకు ఈ నివేదిక ప్రాతిపదికగా పనిచేయాలన్నది. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంతో, శాసనసభ వేదికగా సభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటన చేసి. తెలంగాణలో విజయవంతంగా పూర్తి చేసిన 'సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన' (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) ను ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి ఆమోదముద్ర వేసిందన్నారు. ముఖ్యమంత్రి సర్వేపై సమగ్రంగా వివరిస్తూ ప్రత్యేకంగా సమావేశమైన శాసనసభ వేదికగా ప్రకటన చేశారన్నారు. రాష్ట్రంలో 46.25 శాతం ఉన్న బీసీలు, మైనారిటీల్లోని బీసీలు కలుపుకుని 56.33 శాతం ఉన్న బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవం, స్థానం కల్పించాలన్న ఆలోచనతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందనీ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాల జనాభా గణాంకాలపై చర్యలు చేపట్టి. ఈ సర్వే నివేదికకు పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించాలన్న ఉద్దేశంతో కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రిమండలి ఉపసంఘం ద్వారా మంత్రిమండలి ఆమోదించి,సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వే 2024 నివేదికను ఈ శాసనసభలో ప్రవేశ పెట్టినందుకు.ప్రత్యేకంగా బీసీలు,ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు తరపునా రాహుల్ గాంధీ కుటుంబానికి మరియు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనాపురం మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తగా నియమితులైన బిజెపి జిల్లా అధ్యక్షులకు శుభాభినందనములు

### - కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మహబూబ్ నగర్ జిల్లాకు ఈ శ్రీనివాస్ రెడ్డి వనపర్తి జిల్లాకు ఉప్పల్లి నారాయణ తో పాటు మిగతా 17 మంది తెలంగాణలోని కొత్తగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులకు అభినందనములు తెలిజేసిన కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఎన్నికల ప్రక్రియ పూర్తయి వివిధ కారణాలవల్ల పెండింగ్లో పెట్టిన నారాయణపేట జిల్లా తో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిగతా జిల్లాలు తెలంగాణలోని మిగిలిన జిల్లాలకు కూడా తొందరలోనే జిల్లా అధ్యక్షులను ప్రకటించాలని అధిష్టాన వర్గాన్ని కోరుతున్నాని అన్నారు.15 నెలల పాలనలోనే కాంగ్రెస్ నేతలు ప్రజలను అబద్ధపు హామీలు చెప్పి అధికారంలోకి వచ్చి ఒక్కటైన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేక చతికెలబడిన రేవంత్ రెడ్డి పాలనపై ఇప్పటికే ప్రజలకు భ్రమలు వీడాయని, మరో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న తరుణాన మరొక్కసారి కెసిఆర్ కు అవకాశం ఇవ్వకుండా కొత్తగా ఎన్నికైన ఎన్నిక కాబోయే అధ్యక్షులు గ్రౌండ్ లెవెల్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేసి నిధులను రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేయకుండా అడ్డుకొని ప్రజలకు విషయాన్ని వివరించి భాజాపపై నమ్మకాన్ని పెంచడానికి కొత్త అధ్యక్షులు గ్రామస్థాయి నుండి పార్టీ ద్వారా ఉద్యమాలు నిర్మింప చేయాల్సి ఉంటుందని కాబట్టి ప్రజలకు మరో ప్రత్యామ్ కోసం బారాస వైపు వెళ్లకుండా భాజపా వైపు తెచ్చుకోవడానికి గ్రామ మండల జిల్లా స్థాయి కార్యకర్తలు పార్టీ ఆదేశాల మేరకు మాత్రమే కాకుండా ఆయా గ్రామాలలో ఉద్యమాలు నిర్మించడానికి మరియు స్థానిక పంచాయతీ మండల ఎన్నికలలో సత్తా చూపడానికి సమాయత్తం కావాలని నారాయణపేట జిల్లా అధికార ప్రతినిధిగా ఆశిస్తున్నని అన్నారు.

## గణిత శాస్త్ర అధ్యాపకుడికి నూతన పరికరం పై మేధో సంపత్తి హక్కులు

### - పేటెంట్స్ రావడం వల్ల యూనివర్సిటీ ఖ్యాతి పెరుగుతుందన్న వీసీ , ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ -



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో గణిత శాస్త్ర అధ్యాపకులు డా మధు మోటమారి రోలర్ స్టాంప్ పరికరం పై పేటెంట్ హక్కులు సాధించారని బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ మధు ను అభినందిస్తూ గణితం అంటే భయపడే బాల బాలికల కోసం గణిత రోలర్ స్టాంప్ పరికరం ఒక అద్భుతమైన శిక్షణ సాధనంగా పని చేస్తుందని,ఈ పరికరం పిల్లలు సంఖ్యలను గుర్తించడంలో మరియు జ్ఞాపకం పెట్టడంలో సహాయం చేస్తుందని,ఈ పరికరాన్ని ఉపయోగించి జోడింపు, తీసివేత, గుణకారం, విభజన వంటి మౌలిక గణిత ఆపరేషన్లను ప్రదర్శించవచునని, అదేవిదంగా సంఖ్యలతో పాటర్న్ సృష్టించి పిల్లలకు సీక్వెన్స్ మరియు సంఖ్యల మధ్య సంబంధాలను అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందని అన్నారు. డా మధు మాట్లాడుతూ ,ఈ పరికరం లో ఐదుగురి సభ్యుల కృషి ఉందని,ఈ పరికరాన్ని ఉపయోగించి భౌతిక ఆకారాలు మరియు వాటి లక్షణాలను,పిల్లలు గణితంతో సంబంధించి కళలను సృష్టించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.కార్యక్రమం లో నాగరాజు ,సురేష్ ,డా రవీందర్ రెడ్డి ,డా అర్జున్ కుమార్ ,డా భూమయ్య ,డా రవికుమార్, డా కరుణాకర్ రెడ్డి ,డా చంద్రశేఖర్ ,రామ్మోహన్ ,డా గురుస్వామి ,డా సిద్ద రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.ఎస్.ఐ .గా ప్రమోషన్ పొందిన ప్రేమ్ కుమార్

### - ప్రేమ్ కుమార్ ను అభినందించిన జిల్లా ఎస్పీ



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా లోని శాంతినగర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ కుమార్ జిల్లాలోని ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందడం జరిగిందని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని కొంతమంది కి మాత్రమే ఏఎస్ఐ గా ప్రమోషన్ రావడం జరిగిందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని ఒక్కరికి మాత్రమే ఏఎస్ఐ గా ప్రమోషన్ వచ్చిందని ఏఎస్ఐ గా ప్రమోషన్ పొందిన ప్రేమ కుమార్ త్వరలోనే జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈయన గత కొన్ని సంవత్సరాలుగా పోలీసు వ్యవస్థలో విధులు నిర్వహిస్తున్నాడని జిల్లాలోని సీనియర్ అధికారిగా ఉంటూ మంచి సేవలు అందుకుంటూ నేడు ప్రమోషన్ పొందడం చాలా అభినందనలు శాంతినగర్ ఎస్ఐ తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ నుండి ఎదుగుతూ శాంతి భద్రతలో తన కర్తవ్యాన్ని నెరవేరుస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ప్రజల సమస్యలను తన సమస్యగా గుర్తిస్తూ ముందుకు వెళ్లే వ్యక్తిగా ఎదిగి నేడు ఏఎస్ఐగా ప్రమోషన్ పొంది ప్రజల అభిమానాలు పొందిన వ్యక్తి ప్రేమ్ కుమార్ అని తోటి సిబ్బంది ఆయనను కొనియాడారు. వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించి ఎక్కడ తన విధులు నిర్వర్తిస్తున్న ఆ యొక్క పోలీస్ స్టేషన్లో ప్రజలు ఆయనకు మంచి పోలీసు అధికారిగా గుర్తింపు తెలిపారని నేడు ఏఎస్ఐ గా విధులు నిర్వహించిన ప్రేమ్ కుమార్ ఆయా ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రతి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించి ప్రజల మా నానాలను, పొందిన అధికారిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి ప్రేమ్ కుమార్ అని జిల్లా అధికారులు కూడా ఆయనకు ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. ఒకవైపు ప్రజల ప్రశంసలు అందుకుంటూ మరోవైపు అధికారుల గుర్తింపును పొంది మరోవైపు కుటుంబానికి తన సమయాని కేటాయించి అందరిలో మంచి వ్యక్తిగా గుర్తింపు పొందిన ప్రేమ్ కుమార్ కు ఆయా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించిన ప్రేమ్ కుమార్ ను ప్రతి ఒక్కరు అభినందించడం ఎంతో శుభ పరిణామమని ప్రజలు ఆయనను కొనియాడారు.

# ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి

### - మండల విద్యాధికారి బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయులు తమ బాధ్యతలను విస్మరించకుండా అంకిత భావంతో పనిచేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. బుధవారం మగ్దూంపూర్, కొత్త కుంటపల్లి, సురాపూర్ ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతి తరగతిగదికి వెళ్ళి విద్యార్థుల ప్రతిభ, సామర్థ్యాలను పరీక్షించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం పరిశుభ్రంగా మరియు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు వంట ఏజెన్సీలకు సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సమయపాలన పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను నిర్వహించాలని ఆదేశించారు.

# భక్తుల దాహార్తిని తీర్చుతున్నందుకు ఆనందంగా ఉంది

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** భక్తుల దాహార్తినితీర్చుతున్నందుకు ఆనందంగా ఉందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కోయిల్ కొండ %శ% రోడ్ లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో ముడా నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ దేవాలయంలో దైవ దర్శనానికి వచ్చే భక్తులకు తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశం తో ఇక్కడ ఆర్ఓ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకటేష్, చిన్న రాములు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్,టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు షబ్బీర్ అహ్మద్, ఫైసల్, అజ్మత్ అలి, జహీర్, అక్బర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్నాటక పర్యటనలో మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు



నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్: కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరనున్న మంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీటిని అత్యవసరంగా విడుదల చేయాలని విన్నవించనున్న బృందం మంత్రి జూపల్లి కృష్ణారావు వెంబడి ఎం.ఎల్ ఏ లు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ లు వెళ్ళారు.

# సాయుధ పోరాటంలో పాటే ఆయుధం

### - సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి







**పాలమూరు మేజర్ న్యూస్ :** నాటి నిజాం పాలకుల దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఎంతో మంది మన తాతలు పోరాటం చేశారని, నిజాంకు వ్యతిరేకంగా జరిగిన సాయుధ పోరాటంలో పాటే ఆయుధం అయిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్ నగర్ పట్టణం లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కవిగా, కళాకారుడిగా, మహా వాగ్గేయకారుడిగా కష్టజీవుల కోసం జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి సుద్దాల హనుమంతు అని కొనియాడారు. తెలంగాణ జాతి యావత్తుని తన కవితలతో మేల్కొలిపిన మహా కవి సుద్దాల హనుమంతు అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన రాసిన "పల్లెటూరి పిల్లగాడ పసులగాసే మొనగాడ.. " పాట ఎందరినో ప్రభావితం చేసిందన్నారు. ఆయన కవితలో ఆవేశం ఉంటుంది. ఆ అర్థాల్లో ఆలోచన ఉంటుందన్నారు. ఆ భావాల్లో సామాజిక స్పృహ ఉంటుందని. సామాజిక స్పృహతో సుద్దాల హనుమంతు వారసత్వాన్ని సజీవంగా ఉంచడానికి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా సుద్దాల హనుమంతు జీవితం సాహిత్యం అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నమీబియా దేశపు పూర్వపు మాజీ మంత్రి బెర్నార్డ్, టిపిఎస్కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, సంస్కృతిక ఉత్సవాల వేదిక అధ్యక్షులు బెక్కం జనార్ధన్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి కురుమూర్తి, సుశ్రుత ప్రజా వైద్యశాల డాక్టర్ ప్రతిభ,ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, డాక్టర్ జె.రాంమోహన్, జగపతి రావు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతి పాఠశాల 100కు 100% ఉత్తీర్ణత సాధించాలి

### - ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమయపాలన పాటించాలి

### - ఉపాధ్యాయుల విద్యా బోధన కొనసాగించాలని డిఇఓ ఉపాధ్యాయులకు సూచించిన డీఈవో







**అచ్చంపేట మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో ప్రతి పాఠశాల 100% ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని డీఈవో రమేష్ సూచించారు. బుధవారం అచ్చంపేట నియోజకవర్గంలోని ఉప్పునుంతల, వంగూరు, మండలాల్లోని దిండి చింతపల్లి, నిజాంబాద్ ఉప్పునుంతల, పిరట్వాన్ పల్లి, గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిఇఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా పై ప్రత్యేక దృష్టి సాధించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అదే తరహాలో ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతికి పని చేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైన ఉంటుందన్నారు.ప్రాథమిక స్థాయి నుండి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధనలో మెళకువలు పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన (అపార్ ఐడి) ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ ఐడి ఆన్లైన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఉపాధ్యాయులను డీఈవో ఆదేశించారునిరంతర సమగ్ర మూల్యాంకనం తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థి సమగ్ర వివరాలను ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రతి నెలలో 3వ శనివారం నిర్వహించే టీచర్స్ పేరెంట్స్ సమావేశాలను విధిగా నిర్వర్తించి విద్యార్థుల సామర్థ్యాలు హాజరు తదితర అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని డీఈఓ పరిశీలించి, నాణ్యమైన రుచికరమైన రోజు వారి మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని, నాణ్యమైన కూరగాయలు, సరుకులు, బియ్యాన్ని ఉపయోగించి విద్యార్థులకు రోజువారిగా అందించాలని డిఇఓ సూచించారు.

# ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** బేటి బచావో బేటి పడావోలో భాగంగా బుధవారం జిల్లా కార్యాలయ సముదాయం (ఐడిఓసి) నుండి ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వరకు టూ వీలర్ వెహికల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథి గా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, ఎంవిఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మావతి,లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిణి మంజుల, పోలీస్ డిపార్టుమెంటు శాఖ షి టీమ్స్, సిడిపివోలు, సూపర్ విసోర్స్ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు మహిళా,శిశు,దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నున్సి , మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757